
RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 58, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 31 - మే - 2026 , వెల రూ.5/-

## ప్రజాప్రతినిధులు వారంలో ఒకరోజు

# క్షేత్రస్థాయిలో ఉండాల్సిందే

### కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లలా తయారయ్యారు

- ఇకపై 10 రోజులకోసారి కార్యకర్తలను కలుస్తా
- అప్పుడు పనిచేసిన వారిని ఇప్పుడు పరిగణనలోకి తీసుకోవాలి..
- సోషల్ మీడియాలో వ్యక్తిగత ప్రచారమేనా.. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పరా?
- పీఏసీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి చురక




హైదరాబాద్: ఇకపై క్షేత్రస్థాయి కార్యకర్తలను తాను 10 రోజులకోసారి కలుస్తానని.. నెలలో మూడు రోజులు వారి కోసం సమయం కేటాయిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిందేనన్నారు. గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. "మంత్రులు.. తాము ఇన్‌ఛార్జిగా ఉన్న జిల్లాకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి.. పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా సమయం కేటాయించాలి. మిగతా 2 లో




### హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం

- చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా
- చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా
- రెండు నెలల నోటీసు తర్వాత రంగంలోకి దిగిన అధికారులు
- చెరువు సరిహద్దులకు కంచె వేసి పరిరక్షణ చర్యలు ప్రారంభం

## రాజస్థాన్‌లోని పలు జిల్లాలను ముంచెత్తిన ఇసుక తుఫాను




రాజస్థాన్‌లో భారీ ఇసుక తుఫాను... పట్టపగలే చీకట్లు!

చురు, బికనీర్, శ్రీ గంగానగర్‌పై తీవ్ర ప్రభావం

అరగంట పాటు దట్టమైన ధూళితో అంధకారంగా మారిన వాతావరణం



## రాష్ట్రంలో సైబర్ నేరాల కట్టడికి

# 'ఏపీ సైబర్ గార్డ్' ఏర్పాటు

- డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి: సీఎం చంద్రబాబు
- ఫిర్యాదు అందిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశాలు
- ఆరు స్తంభాల వ్యవస్థతో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రణాళిక
- ఏపీలో నేరం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని సీఎం స్పష్టం

అమరావతి: "డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" మిగతా 2 లో

## పోలవరం అడవుల్లో పులి సంచారం..

## అధికారులకు పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు




### పులిని బంధించాలని అటవీ శాఖకు డిప్యూటీ సీఎం ఆదేశం

అమరావతి: పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. మిగతా 2 లో

## సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని

# ప్రజలు బాగా గుర్తించారు

### దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి

- "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు
- మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు
- రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు.



అమరావతి: గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్టేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. మిగతా 2 లో




## గాదె వెంకటరెడ్డి మృతిపై

# రేవంత్ సంతాపం

- వయోభారంతో కూడిన అనారోగ్య సమస్యలతో కన్నుమూసిన గాదె వెంకటరెడ్డి
- రాజకీయాల్లో అత్యంత సౌమ్యుడు అని కితాబునిచ్చిన రేవంత్
- రాజకీయాల్లో ఆయన లేని లోటు తీర్చలేనిదని వ్యాఖ్య

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి (85) మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నిన్ను దీవానాగాడు అంటే తప్పా?

# ధిమాక్ లేనోడు అంటే తప్పా?"

### నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్

- ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్
- గ్రామాల్లో జనాలు కాంగ్రెస్‌ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య
- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ



హైదరాబాద్: తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత మిగతా 2 లో

## సీఎల్పీ సమావేశానికి ముందే

# గవర్నర్‌తో డీకే భేటీ



కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి పదవి ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ అనూహ్యంగా పావులు కదిపారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశం జరగడానికి ముందే ఆయన శనివారం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్‌తో భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరిం చుకుంది. తన సోదరుడు, మాజీ ఎంపీ మిగతా 2 లో




### ప్రాజెక్టుల పూర్తికి తగదువు విధించండి: సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదు
- "ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవ తేదీలు ప్రకటించాం
- పెద్ద పరిశ్రమలను 18 నెలల్లోగా ఉత్పత్తి ప్రారంభించాలి
- . దశాబ్దాల తరబడి జాప్యం చేయడం సరైన విధానం కాదు'

## వచ్చే ఏడాది కేటీఆర్ పాదయాత్ర..

# కేసీఆర్ బస్సు యాత్ర

### అసెంబ్లీ ఎన్నికల దిశగా క్షేత్ర స్థాయిలో జోరు పెంచే యోచన

- బీఆర్ఎస్ భారీ వ్యూహం.. కేసీఆర్ దూకుడు
- కాంగ్రెస్ హామీల అమలు వైఫల్యంపై నిరంతర రాజకీయ దాడి
- కాంగ్రెస్ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు వెళ్లకుండా ప్రత్యేక ప్రణాళిక
- సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా కార్యాచరణ షురూ
- 'సర్'పై అవగాహన పేరిట గ్రేటర్ ఎన్నికలపై స్పెషల్ నజర్
- 'జెన్ జీ'ని చేరుకోవడం లక్ష్యంగా ప్రత్యేకంగా ముఖాముఖిలు




హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న రాజకీయ పోరుకు మరింత పదును పెట్టేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమైంది. ఎన్నికల హామీల అమలులో వైఫల్యం, ప్రజాసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాలనలో అవినీతి, అధికార పార్టీ నేతల అక్రమాలపై ఆరోపణలను ప్రధాన అస్త్రాలుగా మలుచుకోవాలని గులాబీ పార్టీ నిర్ణయించింది. మిగతా 2 లో

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

# సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం

పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం

సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన

### విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం



ఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను మిగతా 2 లో

# యువ ఈఎన్‌టీ వైద్యులకు ఆధునిక శస్త్రచికిత్సలపై ప్రత్యక్ష శిక్షణ



హైదరాబాద్, మే 30: ఆధునిక ఈఎన్‌టీ మరియు స్కల్‌బేస్ శస్త్రచికిత్సలపై యువ వైద్యులకు ప్రత్యక్ష అవగాహన కల్పించాలనే లక్ష్యంతో అపోలో హాస్పిటల్స్ జూబ్లీ హిల్స్ లో రెండు రోజుల అంతర్జాతీయ 360డిగ్రీ ఈఎన్‌టీ & స్కల్‌బేస్ కాన్ఫరెన్స్‌ను అపోలో హాస్పిటల్స్ , జూబిలీ హిల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రామ్‌చంద్ర జే, డాక్టర్ రవికిరణ్, మెడికల్ డైరెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో భాగంగా పేద రోగులకు ఉచితంగా 12 క్లిష్టమైన స్కల్‌బేస్ శస్త్రచికిత్సలు నిర్వహించామని ఈ శస్త్రచికిత్సలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా యువ వైద్యులకు చూపిస్తూ శస్త్రచికిత్సల్లో తీసుకునే నిర్ణయాలు, చికిత్స విధానాలపై అవగాహన కల్పించామని , లైవ్ సర్జరీల ద్వారా క్లిష్ట కేసుల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మినిమల్ ఇన్వేసివ్ విధానాలపై యువ వైద్యులు ప్రాయోగిక పరిజ్ఞానం పొందారని ఆయన తెలిపారు.అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్ మరియు ఏఓఐ హైదరాబాద్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి 250 మందికి పైగా ప్రముఖ ఈఎన్‌టీ శస్త్రచికిత్స నిపుణులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు హాజరయ్యారు.తరచూ తలనొప్పి, సైనస్ ఇన్ఫెక్షన్లు, ముక్కు బ్లాకేజ్, ముక్కు నుంచి రక్తస్రావం, వినికిడి తగ్గడం, చెవిలో మోగుడు శబ్దం, తల తిరగడం, గొంతు మారడం, మింగడంలో ఇబ్బంది, గురక, నిద్రలో శ్వాస ఆడకపోవడం వంటి ఈఎన్‌టీ సంబంధిత సమస్యలతో వేలాది మంది బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఇటువంటి రోగులకు ఆధునిక చికిత్సలు అందించేందుకు నైపుణ్యం కలిగిన ఈఎన్‌టీ వైద్యుల అవసరం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. యువ వైద్యులకు అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులపై ప్రత్యక్ష శిక్షణ అందించడం ద్వారా మరింత మంది నిపుణులను తీర్చిదిద్దేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో అవసరమని అపోలో హాస్పిటల్స్ ఈఎన్‌టీ వైద్యుడు, కాన్ఫరెన్స్ నిర్వహణాధ్యక్షుడు డాక్టర్ వేమూరు తేజస్వి సూచించారు..అపోలో హాస్పిటల్స్ ఈఎన్‌టీ వైద్యుడు, కాన్ఫరెన్స్ నిర్వహణాధ్యక్షుడు డాక్టర్ వేమూరు తేజస్వి మాట్లాడుతూ ఈ విభాగంలో చెవి, ముక్కు, గొంతు సంబంధిత క్లిష్ట వ్యాధులతో పాటు మెదడు అడుగు భాగం సమీపంలో ఏర్పడే ట్యూమర్లు, ఇన్ఫెక్షన్లు, నాడీ సంబంధిత సమస్యలకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఎండోస్కోపిక్ స్కల్‌బేస్ సర్జరీ, సైనస్ సర్జరీ, చెవి వినికిడి శస్త్రచికిత్సలు, కోక్లియర్ ఇంప్లాంట్స్, స్లీప్ అప్నియా సర్జరీలు, పిల్లల ఈఎన్‌టీ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.మలేషియాకు చెందిన డాక్టర్ ప్రిషగన్ నారాయణన్, ముంబైకి చెందిన డాక్టర్ నారాయణ జయశంకర్, జైపూర్‌కు చెందిన డాక్టర్ సతీష్ జైన్, చెన్నైకి చెందిన డాక్టర్ సంజీవ్ మోహంతి శాస్త్రీయ సదస్సులకు నాయకత్వం వహించారు.ఈ అంతర్జాతీయ శాస్త్రీయ సదస్సు నిర్వహణలో డాక్టర్ వేమూరు తేజస్వి, డాక్టర్ శ్రీపతి సందీప్, డాక్టర్ మణిదీప్, డాక్టర్ నయనికా రెడ్డి, డాక్టర్ అర్జున రంగిశెట్టి కీలక పాత్ర పోషించారు. సదస్సు నిర్వహణను సమర్థవంతంగా సమన్వయం చేస్తూ దేశ విదేశాల నుంచి వచ్చిన నిపుణుల మధ్య విజ్ఞాన మార్పిడికి వేదికగా నిలిచేలా కృషి చేశారు.

## అంగన్వాడిలో విద్యారంభ ధ్రువీకరణ పత్రం ప్రదానం

**చిన్నారుల భవిష్యత్‌కు పునాది బాల్య సంరక్షణ**

**విద్యాభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు దోహదం**

**–బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ**



బోనకల్, మే 30:బాల్య సంరక్షణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. బోనకల్ గ్రామంలోని నాలుగో అంగన్వాడి కేంద్రంలో శనివారం విద్యారంభం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి కంటసాని అవంతికకు బాల్య సంరక్షణ మరియు విద్య ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ కొండా , బాలల అభివృద్ధి ప్రాజెక్టు కార్యాలయ అధికారి షకీరా బేగం, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి పాల్గొని చిన్నారికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... బాల్య దశలో అందించే సంరక్షణ, పోషకాహారం, విద్య పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు.పిల్లల మానసిక, శారీరక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## ఉద్యోగ భద్రత- కనీస వేతనం
## కోసం ఆరవ రోజుకు చేరిన వీఓఏల నిరవధిక సమ్మె

**“గౌరవ వేతనం కాదు... జీవించే కనీస వేతనం కావాలి”**

**అంటూ ప్రభుత్వానికి వీఓఏల గళమెత్తింపు.**



బోనకల్, మే 30:గ్రామీణ పేదరిక నిర్మూలన, మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు అనుసంధానం, సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ స్థాయి కార్యకర్తలకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఈ సమ్మెలో వీఓఏలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి తమ గోడును వినిపించారు.సమ్మె సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తున్నప్పటికీ తమకు సరైన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పేరుతో జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందని, కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు.వారి ప్రధాన డిమాండ్లలో నెలకు రూ.26 వేల కనీస వేతనం, సంస్థ ఉద్యోగులుగా గుర్తింపు, ఉద్యోగ భద్రత, అర్హులైన వారికి పదోన్నతులు, సామూహిక ఆరోగ్య బీమా సౌకర్యం, కార్యనిర్వహణకు అవసరమైన నెట్ సౌకర్యం కల్పించడం, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులలో సవరణలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ సమ్మె శిబిరాన్ని సందర్శించి వీఓఏల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ మాట్లాడుతూ...వీఓఏలు గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, పొదుపు కార్యక్రమాలు, రుణాల అనుసంధానం, సంక్షేమ పథకాల అమలు, వివిధ రకాల సమాచార సేకరణ, ఎన్నికల సమయంలో ప్రభుత్వ విధులు వంటి అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వారి సేవలకు తగిన గౌరవం, స్థిరమైన ఉద్యోగ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణాభివృద్ధికి వీఓఏలు చేస్తున్న సేవలు అమూల్యమని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.సమ్మెలో పాల్గొన్న వీఓఏలు “ఉద్యోగ భద్రత మా హక్కు”, “గౌరవ వేతనం కాదు -- కనీస వేతనం కావాలి”, “శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వాలి” అంటూ నినాదాలు చేస్తూ తమ పోరాటాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. తేలూరి రమేష్, మరీదు శేషు, గంగుల పుల్లయ్య, ఒరుగు నరసింహారావు, టైగర్, మల్లెల యాలాద్రి , పురుషోత్తం మరియు తదితరు గ్రామ పెద్దలు పాల్గొని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# తండ్రి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో అన్నదానం

**మండేపూడి కుటుంబం సేవాభావానికి గ్రామస్తుల ప్రశంసలు**

**తల్లిదండ్రులు జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం పలువురికి ఆదర్శం.–బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ**



బోనకల్, మే 30:తన తండ్రి కీర్తిశేషులు మండేపూడి రామకోటయ్య జ్ఞాపకార్థం మండేపూడి శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు బోనకల్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు కడుపునిండా భోజనం అందజేస్తూ మానవత్వాన్ని చాటిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.ఈ సేవా కార్యక్రమంలో మండేపూడి శ్రీనివాస్ రావు, దుర్గ, మండేపూడి మదన్, మురళి తదితర కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రేమతో భోజనం వడ్డించి తమ తండ్రి జ్ఞాపకాన్ని సార్థకం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, మాజీ జెడ్పీటీసీ బానోతు కొండ ముఖ్య అతిథులుగా హాజరై వృద్ధులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు, స్థానిక ప్రముఖులు కూడా కార్యక్రమంలో పాల్గొని కీర్తిశేషులు రామకోటయ్యకు ఘనంగా నివాళులర్పించారు. వృద్ధుల ముఖాల్లో ఆనందాన్ని నింపుతూ నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు.తమ తండ్రి జ్ఞాపకాన్ని కేవలం స్మరించుకోవడమే కాకుండా, వృద్ధులకు ఆత్మీయంగా భోజనం అందించి మానవీయ విలువలను చాటిన మండేపూడి కుటుంబ సభ్యుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో.. బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బోనకల్ గ్రామ మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు, తేలూరి రమేష్, గంగుల పుల్లయ్య, ఓరుగు నరసింహారావు, యార్లగడ్డ శ్రీను మరియు వృద్ధాశ్రమం నిర్వాహకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ సర్కార్..!

**–టిఆర్ఎస్–మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి–**



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్షం) నేటి శుభోదయం:(మే30); రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధినీ పూర్తిగా గాలికొదిలేసి మరిచిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారూ .సభ్యత్వ నమోదు కార్యక్రమం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పనులు చేయకున్నా బిల్లులు తీసుకున్నారని,గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు ఇవ్వడం లేదని,బిఆర్ఎస్ హయాంలో జరిగిన పారదర్శకపాలన కాంగ్రెస్ పాలనలో లేదని సర్పంచులు మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పల్లె ప్రగతి, మిషన్ భగీరథ, రైతుబంధు వంటి పథకాల ద్వారా అభివృద్ధి వేగంగా జరిగిందని తెలిపారు.ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు సరైన నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గ్రామాల్లో .ప్రజలు,రైతులు, మహిళలు, యువత కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు.పార్టీ నాయకులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ పారిశుధ్య వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్ల ఏర్పాటు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు, పారిశుధ్య విభాగానికి చెందిన అన్ని వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇంధన వినియోగంపై ఖచ్చితమైన పర్యవేక్షణ, పారదర్శకత పెంపు, వాహనాల నిర్వహణలో సామర్థ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సెన్సార్ల ద్వారా వాహనాల్లోని ఇంధన స్థాయిని ఖచ్చితంగా తెలుసుకోవడంతో పాటు, ఇంధన వినియోగ వివరాలను రియల్–టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. తద్వారా ఇంధన దుర్వినియోగాన్ని నివారించడంతో పాటు, వాహనాల పనితీరుపై మెరుగైన నియంత్రణ సాధ్యమవుతుంది.నగర పారిశుధ్య సేవలను మరింత ఆధునిక సాంకేతికతతో బలోపేతం చేయడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టడం జరుగుతుంది.



## ప్రజల పక్షాన పోరాడే జననేతకు జన్మదిన శుభాకాంక్షలు!



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రం లో బాజిరెడ్డి జగన్ పుట్టినరోజు ను కేక్ కట్ చేసి స్వీట్ లు పంచుకున్నారు బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇన్‌ఛార్జ్‌గా.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ, ప్రజలకు భరోసానిస్తూ, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రియతమ యువ నాయకుడు బాజిరెడ్డి జగనన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమం లో సిరికొండ సర్పంచ్ మల్లెల సాయిచరణ్, తోట రాజన్న, దువ్వూరి సంతోష్ రెడ్డి,భూషణ్ రెడ్డి, ఆన్సర్,కర్కా భూపాల్, పులింటి రంజిత్, మహేందర్ తదితరులు ఉన్నారు



# పెంచిన పెట్రోల్, డీజిల్, ఎరువుల వెంటనే ధరలను తగ్గించాలి

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )దేశం లో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగశీ నిత్య దరిద్రం లో బతుకుతున్న ప్రజలల పై పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం హేయమైన పాలనకు నిదర్శనం అని రామకృష్ణ దుయ్య బట్టారు కేంద్ర ఎన్ డి ఏ బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్,ఎరువుల, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, అయన డిమాండ్ చేసారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ కమిటీ పిలుపు భాగంగా సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో. తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిరసన కార్యక్రమానికి ఇాఖమీా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రమేష్ అధ్యక్ష త వహించిన కార్యక్రమం లో పిట్ల రామకృష్ణ మాట్లాడుతూ. .. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల నుండి పేద ప్రజల మీద మధ్యతరగతి ప్రజల మీద పెట్రోలు, డీజీలు, గ్యాస్ నిత్యవసర సరుకులు ,వ్యవసాయ పంటలకు సంబంధించిన ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ వంటి ధరలు పెంచి పేదలు మధ్యతరగతి వర్గాల మీద భారాలు మోపటం నరేంద్ర మోడీ దుర్మార్గమైన పరిపాలనకు నిదర్శనమని విమర్శించారు. విశ్వ గురువుగా చెప్పుకుంటూ ప్రజలను హింసించడం, మానసికంగా వేధించటం ప్రజల జీవితాలలో నరకయాతనగా మార్చటం ఏ మేరకు సమంజసమైనదని ఆయన ప్రశ్నించారు. నరేంద్ర మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. ఆదాని అంబానీ ఆస్తులు పెంచడానికే పాటుపడుతున్నారని, ప్రజలను గాలికి వదిలేసినారని ఆయన విమర్శించారు . ప్రజలు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా



వ్యతిరేక విధానాల మీద ఉద్యమిస్తుంటే, మతోన్మాదాన్ని, అల్లర్లను రెచ్చగొట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకుంటే భవిష్యత్తులో ప్రజల చేత తిరస్కరించబడతారని ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ అమలు చేస్తామని డాంబికలు పలికి నేడు ఆచరణలో ప్రజలకు పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. వ్యవసాయం లో పూర్తిగా విద్యుత్ పై అదారపడి నడుస్తున్న రైతుల నడ్డి విరిచే బీజేపీ కుట్రలకు కాంగ్రెస్ తల వొగ్గి విద్యుత్ ట్రాన్సపార్మర్స్ కు మీటర్లు బిగింపుకు పునుకోవడం షోచనియమన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ప్రజల, రైతులకు యమపాషాలు వదులుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమానికినాయకులు పాల్గొని సంఘీభావం తెలుపగా, జిల్లా నాయకుల తోట రాజన్న ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు, మల్కి లింబన్న, సాయి రెడ్డి, దామోదర్, ఈ రమేష్,ఎస్ కిషోర్,బి కిషోర్, అనీష్, ఆశిష్, గ్యామ గంగన్న, పి ఎల్లన్న, జె రాజు, పి నర్సాయ్య,బట్టు సాయిలు.దీ=ా నాయకులు. భూషణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కిషన్, సిరికొండ సర్పంచ్ సాయి, సురేందర్, కే శ్రీనివాస్,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 108 వాహనంలో ప్రసవం



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలంలోని తుమ్మిరిగూడెం గ్రామానికి చెందిన సునీత అనే గర్భిణీ ని 108 అంబులెన్స్ వాహనంలో తీసుకొని వెళ్తుండగా శనివారం ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు నొప్పులు రావడంతో తొలుత చింతూరు సీహెచ్సీకి కుటుంబం సభ్యులు తీసుకొచ్చారు. అక్కడ కాన్పు రాకపోవడంతో వైద్యులు పరీక్షించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆమెను భద్రాచలం 108 వాహనంలో తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు అధికం అవ్వడంతో రోడ్డు ప్రక్కన వాహనం ఆపి 108 సిబ్బంది ఎం.వెంకట్, ఏ.వెంకట్ ప్రసవం చేశారు.

# “ పొగాకు దూరంగా ఉండండి - ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి “

**: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: “ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం” 31 ను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని,ఈ రోజు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థలు, గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగం క్యాన్సర్, గుండె జబ్బులు, పక్షవాతం, శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులకు ప్రధాన కారణమని తెలిపారు. సిగరెట్లు, బీడీలు, గుట్కా, ఖైనీ, పాన్ మసాలా వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ ఆర్థిక పరిస్థితిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ప్రత్యేకంగా యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానివేయడం ద్వారా క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, ఆరోగ్య విద్యా సదస్సులు నిర్వహించి ప్రజలకు పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలీని,పొగాకు వినియోగాన్ని మానుకోవాలనుకునే వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సలహాలు, వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

# త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు

**- తడిసినా, మడతపెట్టినా దెబ్బతినవు చిరిగిపోవు**

**- నకిలీ నోట్లకు చెక్‌పెట్టేలా ప్రత్యేక భద్రతా ఫీచర్లు**

**- ఎక్కువ కాలం మన్నిక, ముద్రణ వ్యయం అదా**

**-- ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసిన రిజర్వు బ్యాంకు (ఆర్ బి ఐ)**

న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: సరికొత్త ప్లాస్టిక్ నోట్ల ప్రత్యేకతలుసాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లు ఎంతో ఆధునికమైనవి, మన్నికైనవి. మన్నికతో ఈ నోట్లు నీటిలో తడిసినా, అనుకోకుండా మడతలు పడినా పాడవవు. సాధారణంగా కాగితపు నోట్లు చిరిగిపోయినట్లు ఇవి అంత సులభంగా చిరిగిపోవు. నకిలీ నోట్ల నియంత్రణ కోసం కరెన్సీ నకిలీల నిరోధానికి ఈ నోట్లలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రత్యేక భద్రతా ఫీచర్లను పొందుపరుస్తున్నారు. పర్యావరణ హితం, వ్యయ నియంత్రణలో ఇవి ఎక్కువ కాలం మనుగడలో ఉండటం వల్ల పదే పదే కొత్త నోట్లను ముద్రించాల్సిన అవసరం తగ్గుతుంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి, ఆర్‌బీఐకి ముద్రణ వ్యయం భారీగా ఆదా అవుతుంది.

### - ఆర్‌బీఐ ముమ్మర కసరత్తు

ఈ సరికొత్త ప్లాస్టిక్ నోట్లను మార్కెట్లోకి తీసుకురావడానికి భారత రిజర్వు బ్యాంకు ఇప్పటికే అంతర్గత కసరత్తును వేగవంతం చేసింది.లనివేదికల ప్రకారం, 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికల్లో భాగంగా కరెన్సీ నిర్వహణలో మార్పులపై ఆర్‌బీఐ దృష్టి పెట్టింది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నోట్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టేందుకు అనువైన వాతావ్రియ పరిస్థితులు, ప్రజల వినియోగ తీరుపై నిపుణుల కమిటీలతో అధ్యయనం చేయిస్తోంది.

### - ఏయే నోట్లు మొదట రానున్నాయి?

ప్రారంభ దశలో భాగంగా నిత్యం ప్రజల్లో ఎక్కువగా చలామణి అయ్యే చిన్న నోట్లను ప్లాస్టిక్ రూపంలో తీసుకురావాలని భావిస్తున్నారు. రూ. 10, రూ. 20, రూ. 50 నోట్లను ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లుగా మార్చే అవకాశం ఉంది. ఈ ప్రయోగం విజయవంతమై, ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తే ఆ తర్వాత విడతల వారీగా రూ. 200, రూ. 500 వంటి పెద్ద నోట్లలోనూ ప్లాస్టిక్ కరెన్సీని ప్రవేశపెట్టేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ నిర్మల పద్మారావు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పద్మారావు





( నేటి శుభోదయ మహేశ్వరం మే 30:) రంగారెడ్డి జిల్లా లో గన్నుతో కాదు పవర్ పెన్ను తో కూడా చూపించిన పద్మారావు నేడు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందడం హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది నిర్మలా పద్మారావు దంపతులకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ... పెళ్లి అనే బంధంతో ఒక్కటై ఒకరినొకరు అర్థం చేసుకుంటూ కలకాలం హాయిగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ .. మరో వసంతం పూర్తి చేసుకున్న మీ అపురూప జంట మరెన్నో ఇలాంటి పెళ్లి రోజులు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.. భార్యాభర్తల అనురాగానికి ప్రతిబింబాలు మీరు.. అన్యోన్యంగా, ఆదర్శమూర్తులుగా వెలుగొందాలని కోరుకుంటూ ముచ్చటైన మీ జంట"సంసారం అంటే ఒకరినొకరు అర్థం చేసుకుంటూ .. కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ .. సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. ఆదర్శ ప్రాయం మీ జంట.. నవ్వులే కురియాలి మీ ఇంట.. పండాలి మీ పంట.. ప్రేమానురాగాలతో ఒక్కటైన మీ అనురాగ జంటకి పెళ్లిరోజు శుభాకాంక్షలు

## ఖమ్మం ఉమ్మడి జిల్లాలో శృతిమించు తున్న ఇసుక మాఫియా ఆగడాలు

**- మణుగూరు , పినపాక, భద్రాచలం ప్రాంతాల్లో ఇసుక దందా- అర్ధరాత్రి అక్రమ తవ్వకాలు- గోదావరినే కేంద్రంగా అక్రమ రవాణా - యంత్రాంగం మౌనం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఉచిత ఇసుక' పథకం కొందరికి వరంగా మారితే పినపాక , భద్రాచలం, కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రం అధికార పార్టీ నేతలకు కాసులు కురిపించే గనిగా మారింది. నిబంధనలను తుంగలో తొక్కి, గోదావరి నది, కిన్నెరసాని గర్భాన్ని ఛిద్రం చేస్తూ ఇసుక మాఫియా సాగిస్తున్న దందా ఇప్పుడు స్థానికంగా కలకలం రేపుతోంది.ఆయా నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల ఇసుక రీచ్‌లు ఇప్పుడు అక్రమార్కులకు అడ్డాగా మారాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం, అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులకు చెందిన కీలక నేతలు ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారు. పేరుకు అనుమతులు తీసుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం మైనింగ్ నిబంధనలను ఏమాత్రం పాటించడం లేదు. మైనింగ్ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయాల్లోనే తవ్వకాలు జరపాలి. కానీ ఇక్కడ మాత్రం అర్ధరాత్రి వేళల్లో వందల సంఖ్యలో టిప్పర్లు ఇసుకను తరలిస్తున్నాయి. భద్రాచలం , పినపాక, మణుగూరు రీచ్‌ల ద్వారా దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ప్రభుత్వం లోడింగ్ చార్జీలు మాత్రమే చెల్లించి ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని చెబుతున్నా, భద్రాచలం లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఒక లారీ ఇసుక లోడింగ్ చేయాలంటే లారీ యజమానుల నుంచి 8,000 నుండి 12,000 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ వసూళ్ల వెనుక శాసనసభ్యుడు చెందిన మనుషులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ఎమ్మెల్యే అనుచరులమని చెప్పుకుంటూ కొందరు మండల స్థాయి నేతలు ఈ దందాను చక్కబెడుతున్నారని సమాచారం.అడ్డగోలు తవ్వకాల వల్ల గోదావరి నది గర్భం రూపురేఖలు మారిపోతున్నాయి. పరిమితికి మించి లోతుగా తవ్వకాలు జరపడం వల్ల నదీ వ్యవస్థ దెబ్బతింటోంది. భారీ టిప్పర్లు ఇరుకైన రోడ్లపై అతివేగంగా, ఓవర్ లోడింగ్‌తో ప్రయాణిస్తుండటంతో భద్రాచలం , సారపాక, మణుగూరు వంటి గ్రామాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కళ్ల ముందే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా, ప్రతిరోజూ 100 నుండి 150 లారీల ఇసుక అక్రమంగా తరలిపోతున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలు ఉండటంతోనే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన వారి అనుచరులే ఈ వ్యవహారంలో ఉన్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి. సామాన్యుడికి చేరాల్సిన ఉచిత ఇసుకను అక్రమార్కుల పాలు కాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది మరి.

## పేకాట స్థావరాలపై-ఏసీబీ మధుసూదన్ బృందం దాడి..!!



హనుమకొండ జిల్లా ప్రతినిధి ( మౌళి )నేటి శుభోదయం: మే 30; హనుమకొండ పట్టణంలో హంటర్ రోడ్‌లోని లోటస్ రెసిడెన్సీలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేసి 11 మందిని అరెస్టు చేశారు. శనివారం నాడు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిన వెంటనే టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆదేశాల మేరకు ఒక బిల్డింగ్ లో సాగుతున్న పేకాట పై దాడి చేసి పలువురుని పట్టుకున్నారు.



ఇక్కడ గుట్టు చప్పుడు కాకుండా గత కొంతకాలంగా పేకాట నిరంతరం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశారు.పట్టుబడ్డ జూదరుల నుంచి రూ.31,440 నగదు, 11 సెల్‌ఫోన్లు, 5 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం జూదరులను సుబేదారి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పేకాట, సెల్ బెట్టింగ్ ఇతర జూదాలు ఆడుతూ తమ భార్యల మెడలోని బంగారన్నంత తాకట్టు పెడుతూ సంసారాలను గుల్ల చేస్తున్న పేకాట దారులపై జిల్లా పోలీస్ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పేకాట కేసులో దొరికిన పాత నేరస్తులను అప్పుడప్పు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందా అని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు

## ఎర్ర బోర్ గ్రామంలో ఐస్ క్రీములో బల్లి ప్రత్యక్షం



చింతూరు, నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా ఎర్రబోర్ ఎర్ర బోరు గ్రామంలో జరిగిన ఒక వివాహ వేడుకలో ఐస్ క్రీమ్‌కు సంబంధించిన దిగ్భ్రాంతికరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది.స్థానికుల కథనం ప్రకారం, ఆ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు విక్రయదారులు ఐస్‌క్రీం అమ్ముతున్నారు. ఆ ఐస్‌క్రీంలో ఒక బల్లి కనిపించిందని చెప్పడంతో, అక్కడున్న వారిలో కలకలం రేగింది.ఈ సంఘటన గురించి తెలుసుకున్న ప్రజలు ఐస్ క్రీమ్ తినడం మానేసి, ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఈ విషయాన్ని సంబంధిత శాఖ గానీ, పరిపాలన యంత్రాంగం గానీ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు.ఆహార పదార్థాలను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పదంగా ఉన్న ఏవైనా ఆహార పదార్థాల గురించి యాజమాన్యానికి తెలియజేయాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో, కలుషితమైన ఆహార పదార్థాల వినియోగం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, అందువల్ల శుభ్రమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే ఉపయోగించాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.దయచేసి పిల్లలను అలాంటి ఐస్ క్రీమ్ బండ్లకు దూరంగా ఉంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## అలరించిన సినీ గానమంజరి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: నాగమల్లివో తీగమల్లివో ,కొంగే జారిపోతుందే,వహ్వా నీ యవ్వనం,మేఘమా మరువకే,ప్రియ రాగాలే గుండెలోన పొంగుతున్నవేల,వెన్నెలైనా చీకటైనా,జాజిరి జాజిరి,చుక్కల పల్లకిలో,కాపురం కొత్త కాపురం,మావ కూతురా నీతో మాటున్నది వంటి సినిమా గీతాలను గాయనీగాయకులు ఆలపించి ఉర్రూతలూగించారు.ళి3:30 జూఎ, 30/5/2026ర ం91 90004 38426: శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలోని ఆకాశంలో ఒక తార కార్యక్రమంలో భాగంగా జి.కుటుంబరావు ఆధ్వర్యంలోని స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ సినీ గాన మంజరి నిర్వహించింది.సూపర్ స్టార్ కృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ భారీ కార్యక్రమంలో గాయనీ గాయకులు తమ గానాలాపనతో అలరించారు. గాయకులు వంజా మాలతి, ప్రసన్నలక్ష్మి,దేవమణి,వీవీ రెడ్డి,భౌమిక్ సాయి,భూషణం, ముల్లగిరి లక్ష్మణ్, తుంగ వెంకటేశ్వర్లు, కుటుంబరావు, శకుంతల,లక్ష్మీస్వరూప, పావని,జనార్ధన్,హెచ్ రవి, నందు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. స్వరమాధురి అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,ఆరేపల్లి పున్నయ్య,గాయకులు గణపతిరాజు,శేఖర్ బాబు,రవీంద్రఫణి,మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు. భక్తిగీతాల గాయకుడు నాగసాయి వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నడిపారు.

## ఖమ్మంలో ప్రారంభమైన భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ 'లాడియా' ఏడో షోరూమ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న లాడియా సంస్థ ఖమ్మంలో తన ఏడో స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. "డైమండ్స్ అందరికీ" అనే లక్ష్యంతో, వినూత్నత, విశ్వసనీయత, కస్టమర్-ఫస్ట్ విధానంతో ముందుకు సాగుతున్న లాడియా, ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది.ఖమ్మంలోని ఈ నూతన స్టోర్‌ను ప్రముఖ నటి నేహా శెట్టి అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి మాట్లాడుతూ "ల్యాబ్-గ్రోన్ డైమండ్ రంగంలో భారత్ విశేష పురోగతి సాధించింది. ఈ రంగంలో మరిన్ని వినూత్న ఆలోచనలను అందిస్తూ ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి లాడియా కట్టుబడి ఉంది. తెలంగాణలోని ప్రముఖ జ్యువెలరీ కేంద్రం ఖమ్మంలో మా ఏడో స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.ల్యాబ్-గ్రోన్ డైమండ్లు పేరుకు తగ్గట్టుగానే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ప్రయోగశాలల్లో తయారు చేస్తారు. ఇవి సహజ వజ్రాల మాదిరిగానే రిఫ్రాక్టివ్ ఇండెక్స్, ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సహజ వజ్రాలకు ఉపయోగించే అదే కలర్, క్లారిటీ ప్రమాణాలతో వీటిని కూడా గ్రేడ్ చేస్తారు.లాడియాలో బంగారు ఆభరణాలతో రూపొందించిన డైమండ్స్ మరియు సాలిటైర్స్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. హారాలు, వడ్డాణాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, చెవిపోగులు, జుంకాలు, ఉంగరాలు మరియు ప్రత్యేక ల్యాబ్-గ్రోన్ పోల్కీలు వినియోగదారులకు లభ్యమవుతాయి.అలాగే లాడియా ప్రత్యేక కస్టమైజేషన్ సదుపాయాన్ని అందిస్తోంది. వినియోగదారులు తమకు నచ్చిన డిజైన్‌ను స్వయంగా రూపొందించుకోవచ్చు.



ఆభరణం రూపకల్పన ప్రక్రియలో ప్రతి దశలో భాగస్వామ్యం కావచ్చు. అంతేకాకుండా, డైమండ్ గ్రేడింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ నుంచి ధృవీకరణ పత్రాలు కూడా అందిస్తారు.లాడియా సంస్థ 24 క్యారెట్ల పాత బంగారంపై ఫుల్ వాల్యూ గోల్డ్ ఎక్స్ఛేంజ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. పాత బంగారాన్ని ఇచ్చి నూతన డిజైన్ల జ్యువెలరీని పొందవచ్చు.డైమండ్ ధరలు ప్రతి క్యారెట్‌కు రూ.24,999 (ఈఎఫ్ -వివిఎస్) నుంచి ప్రారంభమవుతాయి. విభిన్నమైన ప్రత్యేక కలెక్షన్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.ప్రారంభోత్సవం సందర్భంగా లాడియా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 2026 మే 30 నుంచి జూన్ 14 వరకు, సాలిటైర్ డైమండ్స్‌పై ఫ్లాట్ 25 శాతం డిస్కౌంట్‌డైమండ్స్, మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 15 శాతం డిస్కౌంట్‌జీరో వేస్టేజ్ ఆఫర్‌ఈ ప్రత్యేక ఆఫర్లతో ఖమ్మం ప్రజలకు అత్యుత్తమ ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీని మరింత అందుబాటు ధరల్లో అందించనున్నట్లు లాడియా సంస్థ వెల్లడించింది.

## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి సంబరాలు**

**పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, అభిమానులు**

**. రాత్రి 12 గంటలకు ప్రారంభమైన జన్మదిన వేడుకలు**

**మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**



మంథని, మే -30, నేటిశుభోదయ :మంథని అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి 12 గంటలకు రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటూ మంత్రి కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధికార ప్రతినిధి సెగ్గం రాజేష్, ప్రముఖ న్యాయవాది రమణ కుమార్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదల వెంకన్న,మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు మరింత సేవలు అందిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## ఎస్సీ వర్గీకరణ ఫలాల" కోసం- "మాదిగలను" సిద్ధపరచాలి...!!



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి ఆర్యం); మే 30: ఎస్సీ వర్గీకరణ ఫలాలను తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలంతా అందిపుచ్చుకోవడానికి వారిని చైతన్య పరచాలని, అందుకు మరుమల ప్రాంతంలో ఉన్న మాదిగ బిడ్డలను సిద్ధపరుచుటకు వారితో మమేకం కావాలని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎంఆర్పి ఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ లు కోరారు.రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గంలో డ్రాప్ అవుట్స్ ని తగ్గించి , విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా మార్గనిర్దేశం చేసి అక్షరాస్యతను పెంపొందించడం కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మే 25 నుండి జులై 5 వరకు 40 రోజుల పాటు గో టు విలేజ్ ప్రోగ్రాం చేపట్టినట్లు ఎవరు తెలిపారు.హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కొయ్యడ రాకేష్ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాదిగలు ,మాదిగ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతన జెండా గద్దెలని నిర్మాణం చేసుకోవాలని కోరారు.జులై 7న మాదిగ జాతి పండుగగా ఎమ్మార్పీఎస్ జెండా పండుగ చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు హన్మకొండ మనోజ్ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు కనకం రాజయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి రామంచ ఏసు మాదిగ, ఎంఎస్పి మండల ప్రధాన కార్యదర్శి అక్కల శంకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఏలూరి కళ్యాణ్ మాదిగ, విద్యార్థులు మేకల విక్రమ్,కొత్త రమేష్,కొయ్యడ స్వామి,ఏలూరి అఖి,గంగారపు బంటి, ఏలూరి జై హిందు,తదితరులు పాల్గొన

## కార్పొరేషన్ కార్మికులకు ఘనంగా సన్మానించిన ఆర్ పి వి అధినేత సాధిక్ అలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల గాంధీ చౌక్ లో ఖాభారస్థాన్, ఈద్గా ప్రాంగణంలో శనివారం బక్రీద్ పండుగ ముగిసిన సందర్భంగా గాంధీ చౌక్ ఈద్గా, ఖాభారస్థాన్ పరిసరాలను గత 7 రోజులుగా అత్యంత పరిశుభ్రంగా ఉంచడంలో అహర్నిశలు శ్రమించిన మున్సిపల్ కార్మికులను, జవాన్‌ను, సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది.పండుగ వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, పరిసరాల పరిశుభ్రతకు వారు అందించిన నిరంతర సేవలను కొనియాడుతూ సిబ్బందికి శాలువాలుతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.ఈ పారిశుద్ధ్య కార్యక్రమం మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం అధికారుల సహకారంతో క్రింది మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి, అభినందించడం జరిగింది:పాపారావు (సీనియర్ మున్సిపల్ కార్మికులు -- 20 సంవత్సరాల సుదీర్ఘ సేవలు) అందించిన వారందరికీ సన్మానించారు. సతీష్, వెంకన్న, గురుస్వామి,వెంకన్న, కృష్ణ, చిన్నప్ప, శ్రీనివాస్, ఉపేందర్, చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అందరి ఆరోగ్యాన్ని కాపాడటంలో, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషించిన మున్సిపల్ సిబ్బంది సేవలు,కృషి ఎంతో అభినందనీయం అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక శ్రేణులు డాక్టర్ నసీరుద్దీన్, నబి, గౌస్, ఆరిఫ్, జబ్బర్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూల మాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. - ఉద్యోగ విరమణ పొందిన వారుబి. నాగేశ్వర్ రావు, ఎస్ ఐ, డబ్లూపిఎస్, ఎన్ ఉప్పయ్య, ఏఎస్ఐ ఖమ్మం టూ టౌన్ఎం గురునాథం, ఏఎస్ఐ ముదిగొండపి ప్రకాష్ రావు, హెచ్ సి మధిర టౌన్పి. లక్ష్మణ్ రావు (ఎస్పై కమ్యూనికేషన్)ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రూ.15.46 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి: ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.15,46,000 విలువ గల 59 చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి అన్నారు.

**చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి:**



సంగారెడ్డి టౌన్ -- 18 చెక్కులు, రూ.3,67,500
సంగారెడ్డి మండలం -- 3 చెక్కులు, రూ.97,000
కొండాపూర్ మండలం -- 18 చెక్కులు, రూ.4,04,000
కంది మండలం -- 12 చెక్కులు, రూ.3,96,000
ఇతరులు -- 8 చెక్కులు, రూ.2,81,500
మొత్తం: 59 చెక్కులు, రూ.15,46,000

ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, టీఎన్జీవోస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, కౌన్సిలర్లు నాగరాజ్ గౌడ్, నవీన్, శ్రీకాంత్, సర్పంచులు ఉమా సాయిగౌడ్, ఖాజా ఖాన్, ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం

**జిల్లా పోలీసు శాఖకు వారు అందించిన సేవలు మరువలేనివి.**

**పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరప్పలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంజిరెడ్డి ఎస్ఐ 1989 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించారని అన్నారు. జిల్లా క్రైమ్ రికార్డు బ్రాంచ్లో సుదీర్ఘకాలం సేవలందించి, సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్ స్థాయికి ఎదగడం వారి సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు.వీరప్ప హెడ్ కానిస్టేబుల్ 1993 సంవత్సరంలో ఆర్మ్ రిజర్వ్ సివిల్ పోలీస్ కానిస్టేబుల్గా పోలీసు శాఖలో చేరి, ఉమ్మడి మెదక్ జిల్లాలో సాధారణ విధులు నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని అన్నారు. సర్వీస్ మొత్తంలో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందడం వారి నిబద్ధతకు నిదర్శనమని వారి సేవలను కొనియాడారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ, సుదీర్ఘ సర్వీసులో ఎలాంటి ప్రతికూల రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందడం అభినందనీయమని అన్నారు.రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ఐ సురేష్, డీసీఆర్బీ ఎస్ఐ కావేరి, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి, తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రావూరి సైదాబాబు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, రఘునాధ పాలెం మండలం వి వెంకటాయపాలెం సొసైటీ ఆధ్వర్యంలో 300 లారీలు, ట్రాక్టర్లు సుమారు రెండున్నర లక్షల బస్తాలు పైన కొనుగోలు చేసి గోడౌన్ కి తరలించడం జరిగింది అని సొసైటీ ఛైర్మన్ రావూరి సైదాబాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సొసైటీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ రావూరి సైదాబాబు మాట్లాడుతూ మొక్కజొన్న కేంద్రాల్లో చివర గింజ వరికి కొని రైతులు ఖాతాల్లో డబ్బులు జమ చేసే పక్కా ప్రణాళిక తో జరుగుతుంది అని తెలిపారు. సొసైటీ పరిధిలోని రైతులు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బాణసంచా కాల్చి ,స్వీట్లు పంచుకుంటూ పాలాభిషేకం చేయడం జరిగింది. అల్లిపురం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో వి వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, సెక్రెటరీ తిరుపతిరావు, రైతులు రావూరి నాగరాజు, గుండె ఆదినారాయణ, పులిమల్ల నాగేశ్వరరావు, మాదినేని సతీష్, పత్తిపాటి శ్రీను, సంక్రాత్రి ప్రసాద్, దమ్మాలపాటి సైదులు, రావూరి వీరయ్య, రావూరి చిన్నరామయ్య తదిత రైతులు పాల్గొన్నారు.



## అయిల్ ప్రసాద్ గౌడ్ (రాగి అంబలి)పంపిణి

**-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం -మానవసేవ యే మాధవసేవ**

**అంటు అయిల్ ప్రసాద్ గౌడ్ (రైల్వే ఉద్యోగి)(రాగి అంబలి)పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర అయిల్ ప్రసాద్ గౌడ్ (రైల్వే ఉద్యోగి) (రాగి అంబలి) పంపిణి,చేసి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. అనంతరం గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర వృద్ధులకు, వికలాంగులకు, పింఛన్దారులకు అంబలి పంపిణీ చేయడం జరిగింది.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, సాకేత్ గౌడ్, ఐలయ్య, రాఘవేంద్రర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ సందర్భంగా కొండవీటి దంపతులకు ఘన సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: కమర్షియల్ టాక్స్ శాఖలో ఏసిటిఓ గా విశిష్ట సేవలందించి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న కొండవీటి లక్ష్మీదేవి ని ఖమ్మంలోని శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి ఎన్ జి ఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీదేవి కమర్షియల్ టాక్స్ శాఖలో తన విధులను నిబద్ధత, నిజాయితీ, అంకితభావంతో నిర్వహిస్తూ సహోద్యోగుల మన్ననలు పొందారని అన్నారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణతో, సేవా దృక్పథంతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడానికి ఇది ఒక కొత్త ఆరంభమని పేర్కొన్నారు.అనంతరం టి ఎన్ జి ఓస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్.ఎస్. జయపాల్ ఇతర యూనియన్ నాయకులతో కలిసి లక్ష్మీదేవి ని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మీదేవి కి పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖ సంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూ.24 కోట్లతో నాలుగు చెక్ డ్యామ్ లు

**- నిర్మాణం సాగులోకి రానున్న 1200 ఎకరాల విస్తీరణం**

**- చెరువులో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు**

**- కట్టుకాచారం పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నూతనంగా రూ.24 కోట్ల తో చెక్ డ్యామ్ లు నిర్మిస్తున్నట్లు ఇరిగేషన్ ఈఈ రమేష్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కట్టుకాచారం చెక్ డ్యామ్ నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో నాలుగు చెక్స్ డ్యామ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా పైనంపల్లి, కట్టుకాచారాం, శంకరగిరితండా, ఊటవాగు తండా లలో రూ.24 కోట్లతో చెక్ డ్యామ్ 'నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణాల వలన దాదాపు 1200 ఎకరాలు సాగులోకి రానున్నటు తెలిపారు. ఈ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేసి మూడు నెలలలో వినియోగంలోకి తీసుకరావాలని కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. చెక్ డ్యామ్ వలన భూగర్భజలాలు పెరుగుతుందని పేర్కొన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. చెరువులలో అనుమతులు లేకుండా,మట్టి ని తరలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అదే విధంగా చేపల వేట సూచించారు. నీటి తరలింపును అడ్డుకుంటామన్నా. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, జేఈ లు టి.నరేష్, రుత్విరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 30,( నేటి శుభోదయ ),జూన్ 5 నుండి 12, 2026 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం ఐ డి ఓ సి కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,399 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని, వారి కోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.పరీక్షల నిర్వహణ కోసం నాలుగు మంది చీఫ్ సూపరింటెండెంట్లు, నాలుగు మంది డిపార్ట్మెంటల్ అధికారులు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు .విద్యార్థులు పరీక్షలకు ముందురోజే తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవాలని , పరీక్ష జరిగే రోజు కనీసం గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో విద్యుత్ సరఫరా, రవాణా, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, వైద్యశాఖ ప్రతినిధి డా. టి. ప్రతాప్, విద్యుత్ శాఖ డీఈ పి.ఎస్.వి.ఎస్. నందయ్య, ఇల్లందు మున్సిపాలిటీ ప్రతినిధి డి. శ్రీనివాస్, ఆర్టీసీ ప్రతినిధి కె. మోహన్రావు, డీపీఓ కార్యాలయ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, పోస్టల్ శాఖ ప్రతినిధి ఎం.డి. అలీం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి ఎం. అశోక్, పోలీసు శాఖ ప్రతినిధి పి.డి. క్రిస్టఫర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఎస్. మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.



## తల్లి కూతుర్ల రికార్డు ఆఫ్ ది వరల్డ్ గిన్నిస్ బుక్ లో చోటు

**-వ్యవస్థాపకుడు అగస్టీన్ దండింగ్ చేతుల మీదుగా.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 30:ఇబ్రహీంపట్నం మండలంలోని మేటిల్ల గ్రామానికి చెందిన తల్లి కూతుర్లు గిన్నిస్ బుక్కు లో చోటు దక్కించుకున్నారు.హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2-2026 తేదీన 777 మందిలో వీరి ప్రతిభను కనబరిచారు.కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచరుగా పనిచేస్తున్న గుంటి అరుణ,ఎస్వీఎస్, టి ఆర్ ఆర్ స్కూల్లో చదువుతున్న గుంటి అభిజ్ఞ రోజ్,10 సంవత్సరాల వయసులోనే రికార్డ్ ,గుంటి శ్రీ విజ్ఞ,8 సంవత్సరాల చిన్న వయస్సులో వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డు సొంతం చేసుకున్నారు.శుక్రవారం గిన్నిస్ వరల్డ్ బుక్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 22 దేశాల నుంచి 2 వేల మంది కీబోర్డు వాయిద్య కారులు గంటపాటు కీబోర్డు ఆగకుండా వాయించారు. వీరికి వ్యవస్థాపకుడు అగస్టిన్ దండింగి సర్టిఫికెట్లు అందించారు.ఈ విషయంతో వారికి వారి కుటుంబానికి ప్రాంతానికి పాఠశాలకు గర్వ కారణంగా నిలిచారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

## నారాయణ సీబీఎస్ఈ బ్రాంచ్ ఎదుట నిరసన




(నిజామాబాద్ రూరల్ డిచ్ పల్లి నేటి శుభోదయ ప్రతి నిధి) ఈరోజు నిజామాబాద్ రూరల్ లోని కేశపూర్ పరిధిలో గల నారాయణ సీబీఎస్ఈ స్కూల్ పేరుతో నకిలీ విద్య సంస్థ పేరిట అడ్మిషన్ పేరుతొ మోసం చేస్తున్నారు విషయం తెలుసుకొని యుఎస్ఎఫ్ఐ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల వలె అడ్మిషన్ కావాలంటూ వెళ్లి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో సిబ్బందిని కలవగా అక్కడ సిబ్బంది ఫీజులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేసి అడ్మిషన్లు జరుగుతున్నట్లు మరియు ఫీజుల వివరాలు దయచేసి బయట ఎవరికి చెప్పకండి మా ఉద్యోగాలు పోతాయి అంటూ బతిలాడినట్లు యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, సిద్ధాల నాగరాజు లు తెలిపారు వారు మాట్లాడుతూ ఇంకా బిల్డింగ్ నిర్మాణమే పూర్తి కాలేదు అనుమతులు లేకున్నా అడ్మిషన్ లు తీసుకుంటున్నారు వివరాలు అడిగితె సాకులు చెపుతు ఇక్కడ నుండి తప్పించుకున్నారు అప్పటివరకు అడ్మిషన్లు తీసుకున్న సిబ్బంది మమ్ముల్ని చూడగానే ఆఫీస్ కు తాళాలు వేసుకొని పారిపోయడం జరిగిందని అన్ని రకాల పర్మిషన్లు ఉన్నట్లయితే న్యాయబద్ధంగా ప్రభుత్వ అనుమతులు తోటి నిర్వహిస్తున్నట్లయితే పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రులు మేల్కొని ఇప్పటికే అక్కడ అడ్మిషన్లు తీసుకున్నటువంటి వారు తమ డబ్బులు వెనక్కి తీసుకోవాలని కొత్తవారు ఎవరు కూడా అడ్మిషన్లు తీసుకోవద్దని విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సీజ్ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి విద్యార్థి సంఘాలుగా ఆ బాధ్యత మేమే తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మారుతి, జిల్లా కమిటీ సభ్యులు సతీష్,భీమశంకర్, శివ, విశాల్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు వినోద్, టీజీవీపీ నాయకులు సిద్దు ప్రణయ్ లు పాల్గొన్నారు..

## మేధావుల గొంతు నొక్కడం అహంకారం

**-ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు పై ట్రోల్ దాడి అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**-ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమార్.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 30:ఆంధ్ర ప్రదేశ్ అధికారంలో ఉన్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేయకూడదనిభిన్నమైన అభిప్రాయాలు చెప్పకూడదని అహంకారంతో మేధావులు నోరు నొక్కి ఎందుకు ఆంధ్రప్రదేశ్ అధికార పక్ష నాయకులు పోలీసులు ప్రయత్నించడం అప్రజాసామికమని ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు శనివారం రోజు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారుమాజీ ఎమ్మెల్సీ ప్రాముఖ్య , రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ నాగేశ్వర్ పై అక్రమంగా కేసు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఏపీ పోలీసులు చేస్తున్న అక్రమ అరెస్టు ప్రయత్నాలుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెంటనే జోక్యం చేసుకొని నాగేశ్వరరావుకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ విశ్లేషకులు సమాజంలో జరిగే పరిణామాలు తమకున్న సమాచారాన్ని బట్టి విశ్లేషించడం ప్రజా బహుళయంలో చర్యలు చేయడం సహజమైన విషయమే అని తెలిపారు.మేధావులు విశ్లేషకులు ప్రజా సమస్యలపై మాట్లాడే మేధావులు విశ్లేషకులు ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రభుత్వాలు ప్రతిపక్షాలు వాటిని అర్థం చేసుకొని లోపాలను సరిదిద్దుకునే చెరితో వ్యవహరించాలని సూచించారు.కాకుండా అక్రమ అరెస్టులకు దిగడం రాజ్యాంగం విరుద్ధమని తప్పిపడ్డారు. తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని భయం భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ప్రశ్నించే ఈశ్వర్ అరెస్టు చేస్తే జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అని అన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు

**- మండలానికి చేరుకున్న 16,840 పుస్తకాలు**

**- జూన్ 2 న విద్యార్థులకు పంపిణీకి ఏర్పాట్లు**




నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ ఏడాది నోట్ పుస్తకాలను కూడ అందించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాల లకు మొత్తం 16,840 నోట్ పుస్తకాలు అందినట్లు తెలిపారు. జూన్ 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించేందుకు ఏర్పాట్లు 'చేసినట్లు తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు జూన్ 12 న పాఠశాలలు ప్రారంభం రోజున అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో "అందించే సౌకర్యాలను వివరిస్తూ... విద్యార్థుల సంఖ్య నమోదు ను పెంచాలని సూచించారు. బడి బాట పిల్లల సంఖ్య ను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ దీపికల సమ్మెకు సిపిఎం మద్దతు

**- గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**

**- సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు**




వైరా, నేటి శుభోదయ ::: గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, సి సి లు గా పదోన్నతి పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ దీపికల పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గ్రామ దీపికలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. శనివారం గ్రామదీపికల దీక్షా శిబిరాన్ని సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల, ఆశా వర్కర్ల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు జరపలేదని ఆయన విమర్శించారు. గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివో యూనియన్ అధ్యక్షురాలు పద్మావతి, ఉపాధ్యక్షురాలు భబిత, మంజుల, షహనాజ్ బే గం, మణి, స్రవంతి, భాగ్యలక్ష్మి, మల్లేశ్వరి,ఏపీఎం రాంబాబు స్వర్ణలత, అంజలి తదితరులు ఉన్నారు.

## ట్రాప్ కేసులో నేలకొండపల్లి పూర్వ తహసిల్దారు నరసింహారావుకు జైలు శిక్ష

ఖమ్మం, నేటి శుభోదయ ::: 2011లో నేలకొండపల్లి తహసిల్దారుగా పనిచేస్తున్న గుండ్ల నరసింహారావు వ్యవసాయ భూమికి ఎన్ఓసి జారీ చేయడానికి మూడు వేల రూపాయలు లంచం అడిగగా, దీంతో బాధితుడు ఏసీబీ ని సంప్రదించాడు.ఎసిబి సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో 2011లో తాసిల్దార్ ను అరెస్ట్ చేశారు. అనంతరం శుక్రవారం 2026 మే 29వ తేదీన తాసిల్దార్ కు వరంగల్ ఏసీబీ కోర్టు జడ్జ్ కే దేశ్ పాండే రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారు. ఈ ప్రాసిక్యూషన్ కు ప్రస్తుత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డిఎస్పి వై రమేష్, సిఐ శేఖర్, ఈ కేసులో పిపి జ్యోతి రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ నరసింహారావు తదితరులు సహకరించారు.

## కలెక్టర్ దివాకర ను కలిసిన మట్టా రాగమయి



ఖమ్మం, నేటి శుభోదయ ::: శనివారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, అమలు పై చర్చించారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి

**–ఎల్ కె జి ,యు కే జీ తరగతులకు ప్రవేశం.**

**–టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 30:ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల ప్రవేశాల పెంపుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రి ప్రైమరీ పూర్వ ప్రాథమిక తరగతులను ప్రవేశపెడుతుందని, అందువల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మంచాల మండల టీ.ఎస్. యు.టి.ఎఫ్.అధ్యక్షులు డాక్టర్ అజ్మత్ ఖాన్ విజ్ఞప్తి చేశారు. గత విద్యా సంవత్సరం రంగారెడ్డి జిల్లాలో 77 పాఠశాలల్లో ప్రి ప్రైమరీ పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించారని, మరియు ఈ విద్యా సంవత్సరం 132 పాఠశాలల్లో ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు. దీనితో రంగారెడ్డి జిల్లాలో మొత్తం 209 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించినట్లు అవుతుందని ఆయన చెప్పారు. నాలుగు సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రీ ప్రైమరి పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో ఎల్కేజీ,(ఎల్ కె జి)యూకేజీ,(యూకేజీ)తరగతులబోధనని మొత్తం ఆంగ్లమా ధ్యమం లో ఉంటుందని, ప్రి ప్రైమరి పూర్వ ప్రాథమిక తరగతులను భోదించే ఉపాధ్యాయులను ప్రభుత్వం ప్రత్యేకంగా నియమిస్తుందని ఆయన అన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలోనే చిన్నారులను చేర్పించాలని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**–అత్యంత వైభవంగా అమ్మవారి కళ్యాణ వేడుకలు**

**–అమ్మ వారి దివ్య ఆశీస్సులతో అందరూ బాగుండాలి –సర్పంచ్ నాగరాజు**




దౌల్తాబాద్, 30 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం మాచిన్ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం రోజు అమ్మవారి కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ, అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని శ్రీ పెద్దమ్మతల్లి అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ బాగుండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి, ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని, వారిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ పెద్దమ్మ తల్లి దివ్య ఆశీస్సులతోనే తాను సర్పంచిగా గెలుపొందడం జరిగిందని, అమ్మవారి దివ్య ఆశీస్సులు గ్రామంపై ఉండాలని వేడుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొక్కల మల్లయ్య, అలయ కమిటీ సభ్యులు, శంకరయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, నర్సింలు, స్వామి, సత్తయ్య శ్రీను, భిక్షపతి, మల్లేష్, దుర్గయ్య, స్వామి, లక్ష్మి నారాయణ, వెంకటయ్య, రాములు, శ్రీను, గ్రామ ముదిరాజ్ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో వేగంగా ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం

**–ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించిన ఇంద్రమ్మ కమిటీ సభ్యులు**

**–ఎమ్మెల్యే సహకారంతో పేదోడి సొంతింటి కల సహకారం**



నేటిశుభోదయ: తలకొండపల్లిరంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శనివారం పోషమోని దేవకమ్మ భర్త పేరు కీర్తిశేషులు పి నారాయణ ఇంద్రమ్మ ఇంటి స్లాబ్ కు పూజ చేసి పనులు ప్రారంభించిన ,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,బి నర్సింలు, పి అశోక్ బాబు,తిరుమణి కృష్ణవేణి, హీనా బేగం ఆరిఫ్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ..సొంత గూడు అనేది ప్రతి సామాన్యుడి కల. ఈ కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకంను తిరిగి ప్రారంభించింది. గతంలో ఉన్న గృహలక్ష్మి వంటి పథకాల కంటే ఇది భిన్నంగా, పారదర్శకంగా అమలు చేయబడుతోంది. ముఖ్యంగా సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యంమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎం అంబాజీ ,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,,నాయకులు ,తిరుమణి కృష్ణయ్య గౌడ్,లకు మల్ల మల్లేష్,పి.శివుడు ,తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కలియదున్నితే మేలు

**- వరి కొయ్యలు కాల్చితే అనర్థమే**

**- భూసారానికి దెబ్బ, పర్యావరణానికి నష్టం**

**- జిల్లాలో అనేకచోట్ల అగ్నిప్రమాదాలు**

**- అవగాహన కల్పించకుంటే మరింత నష్టం**

ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: వరి కోతలు పూర్తి కాగానే మిగిలిన వరి కొయ్యలను కాల్చడం రైతులకు ఆనవాయితీగా మారింది. వాటిని కాల్చడం వల్ల భూసారం దెబ్బతిన్నడమే గాకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తెలిసినా కూడా రైతులు అదేపనిగా వరి కొయ్యలను కాలుస్తున్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల గాలికి, ఎండ తీవ్రతకు మంటలు అదుపులోకి రాక పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలోని నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, ముదిగొండ తదితర మండలాల్లో రైతులు వరి కొయ్యలు కాల్చడం వల్ల పక్కనే ఉన్న పంటలపై పడి తీవ్ర నష్టం జరిగింది. వ్యర్థాలను తగలబెట్టడం వల్ల పర్యావరణానికి, నేలకు, రైతు ఆదాయానికి ఎంతో నష్టం కలుగుతోంది. ఏటా వానాకాలం దుక్కులకు ముందు రైతులు పొలాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించుకోవాలి తప్ప మంట పెట్టడం శ్రేయస్కరం కాదని శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అదికారులు సూచిస్తున్నారు. పర్యావరణానికి నష్టమే కాకుండా భూమిలో పోషకాలు, పంటలకు మేలు చేసే కీటకాలు చనిపోయి చీడపీడలకు ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు.

**- పర్యావరణానికి, ఆస్తి, ప్రాణాలకు ప్రమాదమే**

వరికొయ్యలు, పత్తికట్టెలు, మొక్కజొన్న వ్యర్థాలను తగలబెట్టినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ లాంటి విషవాయువులు విడుదల అవుతాయి. వాయుకాలుష్యం బాగా పెరుగుతుంది. పొగతోపాటు బూడిద గాలిలో కలిసి చుట్టూ ఊర్లు, నగరాల్లో శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు పెరుగుతాయి. అలాగే భూసారం కూడా దెబ్బతిననున్నది. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల నేలలో ఉండే సేంద్రియ కర్బనం, నైట్రోజన్, ఫాస్పరస్, పొటాష్, గంధకం లాంటి పోషకాలు నాశనం అవుతాయి. ఒక టన్ను పంట వ్యర్థం కాల్చడం వల్ల సుమారు 5నుంచి 6 కిలోల నత్రజని, 2నుంచి 3కిలోల పాస్ఫరస్, 25కిలోల కంటే ఎక్కువ పొటాష్, 400కిలోల సేంద్రియ కర్బనం నష్టం జరుగుతుందని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. నేలపై మంట వల్ల తేమ శాతం, మేలు చేసే బ్యాక్టీరియా, ఫంగై తగ్గడంతో నేల బురదగా మారి దున్నడం కష్టమవుతుంది. తర్వాత పంట దిగుబడి తగ్గుతుంది. అలాగే మట్టి తేమ ఆవిరై, భూగర్భ జలాలు ఎక్కువగా వాడాల్సి రావడం వల్ల నీటి ఖర్చు, వంపు ఖర్చు పెరుగుతుంది. పోషకాలు లేకపోవడం వల్ల రసాయనిక ఎరువులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడి ఖర్చు పెరుగుతుంది. దీర్ఘకాలంలో దిగుబడి తగ్గడంతో రైతుకు ఆర్థికంగా తీరని నష్టం వాటిల్లనున్నది. పొలాల్లో వ్యర్థాలు నిప్పుపెట్టడం ద్వారా దగ్గరలో ఉన్న ఇతర పంటలు, జీవాలు, గృహాలు, విద్యుత్‌బోర్ల వంటి ఆస్తులు మంటల్లో కాలిపోయే ప్రమాదం ఉంటుంది. ఆ పొగ, వేడివల్ల పశువులకు శ్వాసకోశ సమస్యలు, కళ్ల సమస్యలు ఏర్పడి పాడి ఉత్పత్తి తగ్గిపోనున్నది. ఇలాంటి నష్టాలు తగ్గించేందుకు వంట వ్యర్థాలను కాల్చకుండా బయోగ్యాస్, కం పోస్టు, మృత్తిక పొగ మంచు, బయోచార్ వంటి మార్గాల్లో ఉపయోగించడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా వరి, మొక్కజొన్న, పత్తి పంటలను రైతులు పండిస్తున్నారు. వరి పంటను హార్వెస్టర్ల ద్వారా కోయడం వల్ల పొలాల్లో కొయ్యలు ఉంటున్నాయి. ఆ తర్వాత పంట కోసం పొలాన్ని సిద్ధం చేయడంలో భాగంగా రైతులు వరి కొయ్యలను కాల్చుతున్నారు. కానీ వాటి అవశేషాలను కాల్చకుండా నేలలోనే కలియ దున్నడం వల్ల వరి కొయ్యలు మట్టిలో కలుస్తాయి. క్రమేపి వాటి నుంచి సేంద్రీయ కర్బనం, నైట్రోజన్ వంటి పోషకాలు నేలకు అందుతాయి. ఇది నేలలో నీరు పట్టుకునే శక్తి, నేల గాలి ప్రసారం పెంచి, తరువాత పంట వరకు భూసార వినియోగాన్ని తగ్గిస్తుంది.

**- ట్రాక్టర్ రోటవేటర్‌తో దున్నితే మేలు**

వరికోసి మిగిలిన కొయ్యకాళ్లను తగలబెట్టకుండా పొలంలోనే వదిలేసి తర్వాత ట్రాక్టర్ రోటవేటర్‌తో రెండు, మూడుసార్లు దున్నితే కొయ్యలు ముక్కలై నేలలోకి పోతాయి. వర్షం ఉండే పొలానికి నీరు పెట్టి, ఎకరాకు 50నుంచి 100కిలోల సూపర్ ఫాస్పేట్ వేస్తే 20నుంచి 30రోజుల్లో కొయ్యలు కుళ్లి సేంద్రియ కర్బనం, పోషకాలు నేలకు అందుతాయి. వరిగడ్డి కొయ్యలను చిన్న ముక్కలుగా కత్తిరించి పేడ, గొబ్బరం, కిరోసిన్ లేదంటే పేపర్‌కలిపి కుప్పల్లో పేర్చి, వేస్ట్ డీకంపోసర్ లేదా సాధారణ కంపోస్టు బ్యాక్టీరియాతో పిచికారి చేస్తే 30నుంచి 45రోజుల్లో కంపోస్ట్ తయారవుతుందని అధికారులు తెలిపారు. జిల్లాలో రైతులు వరికొయ్యలు కాల్చకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించకుంటే జిల్లాలో మరిన్ని పంట పొలాలు దగ్ధమయ్యే అవకాశాలున్నాయి.

**అవగాహన కల్పిస్తున్నాం**


**- యం. రాధ, మండల వ్యవసాయ అధికారి**

వరికొయ్యలను తగులబెట్టకుండా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వానాకాలం పం టల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రైతువేదికల్లో అవగాహన చేపడుతున్నాం. ఈ విషయంలో ఏఈవోలను అప్రమత్తం చేస్తున్నాం. వరికొయ్యలను తగులబెట్టడం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరిస్తున్నాం. రైతులు ఆచరణలో మార్పు తెచ్చుకోవాలి.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు వేగవంతం చేయాలి.**

**జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి – జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 30,( నేటి శుభోదయ ),అశ్వారావుపేట పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు, వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, ఫిర్యాదులను తెలుసుకున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు . అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా, గృహ నిర్మాణ, రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గజ్వేల్‌లో బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

**పదో తరగతి, ఇంటర్‌లో**

**ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు**

**ఘనంగా సన్మానించిన గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం**



గజ్వేల్, 30 మే 2026 : నేటి శుభోదయ:గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సత్యసాయి మందిరంలో విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 2025–26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బ్రాహ్మణ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. దాచవరం విజయరామ శర్మ (573 మార్కులు) ప్రథమ బహుమతి, రేబల్లి శర్మద (570 మార్కులు) ద్వితీయ బహుమతి సాధించారు. ఇంటర్మీడియట్ విభాగంలో శాస్త్రుల యశస్విని (983 మార్కులు) ప్రథమ, దేవునూరి అర్చన (964 మార్కులు) ద్వితీయ, శాస్త్రుల మనస్విని (925 మార్కులు) తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు శంకర శర్మ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గత ఏడాది నుండి ఈ నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతర విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచి, వారికి స్ఫూర్తిగా నిలుస్తాయని కార్యదర్శి రవీందర్ రావు అభిప్రాయపడ్డారు. కార్యక్రమ సమన్వయకర్త, ఉపాధ్యక్షులు విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. పురస్కారాలు అందుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేయగా, వారి తల్లిదండ్రులు బ్రాహ్మణ సంఘం కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జితేందర్ రావు, రాష్ట్ర బాధ్యులు రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు వరదాచారి, నరసింహ రామ శర్మ, వాసవా చారి, మోతె మధు, ఆర్. మధుసూదన్, ప్రవీణ్, రాజేశ్వర శర్మతో పాటు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ వెంకటేశం, వెంకట నరసింహ రెడ్డి, లింగం మరియు పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరిగి డిపో ఆధ్వర్యంలో మూడు జ్యోతిర్లింగాలు సహా ప్రముఖ పుణ్యక్షేత్రాల యాత్ర



వికారాబాద్ మే 30నేటి శుభోదయ:పరిగి డిపో భక్తుల కోసం ప్రత్యేక పుణ్యక్షేత్రాల యాత్రను ఏర్పాటు చేసింది. జూన్ 8న ప్రారంభమయ్యే ఈ ఏడు రోజుల యాత్రలో మూడు జ్యోతిర్లింగాలతో పాటు దేశంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలను దర్శించే అవకాశం కల్పించబడింది. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు ద్వారా ఈ యాత్ర నిర్వహించనున్నారు.యాత్ర జూన్ 8 ఉదయం 9 గంటలకు పరిగి నుంచి ప్రారంభమై జూన్ 14 రాత్రి 11 గంటలకు తిరిగి పరిగికి చేరుకుంటుంది. ఈ యాత్రలో బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం, ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమం, కాశీ విశ్వనాథ క్షేత్రం, అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి ప్రాంతం, ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగం, మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగం వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించే అవకాశం ఉంటుంది.యాత్ర చార్జీ ఒక్కొక్కరికి రూ.7,600గా నిర్ణయించారు. భోజన ఖర్చులు యాత్రికులే భరించాల్సి ఉంటుంది. పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉన్నందున ముందస్తు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ పవిత్ర యాత్రలో పాల్గొని దైవానుగ్రహాన్ని పొందాలని డిపో మేనేజర్ కె. కృష్ణమూర్తి పరిగి ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందస్తు నమోదు మరియు పూర్తి వివరాల కోసం 75690 65644, 949021648 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఒంటి కాళ్లపై నిలబడి విఓఏల వినూత్న నిరసన



వికారాబాద్ మే 30నేటి శుభోదయ: కుల్కచర్ల మండల కేంద్రంలో గ్రామ సంఘాల నిర్వాహక సహాయకులు తమ సమస్యల పరిష్కారం కోసం వినూత్నంగా ఒంటి కాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం శాంతియుత మార్గాల్లో ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో నిరసన బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు.తమ డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు లక్ష్మి, చంద్రయ్య, లలిత, గోపాల్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సాధికారతే సమాజాభివృద్ధికి పునాది

**-పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి నసూయ సీతక్క.-రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి. -విద్య, ఆరోగ్యం, సంస్కారం జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి**






ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 30:99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరములో మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ - స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమ్మ మాట-అంగన్వాడీ బాటా కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలకు యునిఫామ్ లు విద్యారాంబ సర్టిఫికేట్ లను మంత్రి చిన్నారులకు అందజేశారు. మహిళా వారోత్సవాల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బాలల మాక్ పార్లమెంట్ - స్నేహ కౌమార బాలికలతో బాలల హక్కుల సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిశోర బాలికల సాధికారత, విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం మరియు నాయకత్వ లక్షణాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల బాలికలను చిన్న వయస్సు నుంచే గుర్తించి వారికి సరైన దిశానిర్దేశం చేయడం ద్వారా భవిష్యత్తులో వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లు, ఎస్పీలు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్య జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన ఆయుధమని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, బాలికలు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం, ఇంటి పనుల్లో భాగస్వాములు కావడం, శ్రమకు విలువ ఇవ్వడం వంటి అంశాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమన్నారు. సెల్ఫోన్‌ను వినోదం కోసమే కాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే వరకు అంకితభావంతో కృషి చేయాలని బాలికలకు పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొంటూ, పోషకాహారం తీసుకోవడం, స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను వినియోగించడం, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్య ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు అందించడంతో పాటు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యత్వం ద్వారా ఆర్థిక భద్రతతో పాటు సామాజిక మద్దతు కూడా లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది కిశోర బాలికలు "స్నేహ" కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారని, వారికి సైకిల్ శిక్షణ, నాయకత్వ వికాసం, వ్యక్తిత్వాభివృద్ధి, ఆరోగ్యం, విద్య తదితర అంశాల్లో ప్రత్యేక శిక్షణలు అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాధికారత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నట్లు వెల్లడించారు. బాలికలు తమ ప్రతిభను గుర్తించి చదువు, క్రీడలు, కళలు, నాయకత్వం తదితర రంగాల్లో రాణించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు గత రెండు దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో విశేష సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు బ్యాంకు రుణాలు పొంది వివిధ జీవనోపాధి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావం, మారుతున్న జీవనశైలుల నేపథ్యంలో కిశోర బాలికలకు సరైన మార్గనిర్దేశం అవసరమని,ఈ నేపథ్యంలో స్నేహ గ్రూపులు మంచి పౌరులుగా ఎదగడానికి వేదికగా నిలుస్తాయని చెప్పారు. ప్రతి బాలిక స్నేహ గ్రూపులలో సభ్యత్వం పొందడమే కాకుండా చురుకుగా పాల్గొనాలని సూచించారు. బాల్య వివాహాలపై ప్రత్యేకంగా స్పందించిన కలెక్టర్, 18 సంవత్సరాలు నిండకముందు ఏ బాలికకూ వివాహం జరగకుండా సంఘాలు, గ్రామస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలిపారు. విద్య ద్వారానే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రతి బాలిక నాణ్యమైన విద్యను అభ్యసించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చదువుకు దూరం కాకూడదని సూచించారు. బాలికల చదువుకు ఆటంకం కలిగించే పరిస్థితులను సంఘాలు గుర్తించి నివారించాలని పిలుపునిచ్చారు. మహిళలు కుటుంబ బాధ్యతలతో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పోషకాహారం, ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై కూడా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. భద్రత అంశం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ గ్రామాల్లో మహిళలు, బాలికలకు ఇబ్బందులు కలిగించే అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.



సెల్ఫోన్ వినియోగంపై విద్యార్థినులకు సూచనలు చేస్తూ, మొబైల్ ఫోన్‌ను అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి అధిక సమయం కేటాయించి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ వయస్సు విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అత్యంత కీలకమని, ప్రస్తుతం కష్టపడితే భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. స్నేహ గ్రూపుల ద్వారా మంచి అలవాట్లు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని, దరంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మాక్ పార్లమెంటరీలో విద్య, ఆరోగ్యం, హోం శాఖలపై చర్చించడం జరిగింది. మాక్ పార్లమెంటరీ లో స్పీకర్, మంత్రులుగా స్నేహ సంఘాల సభ్యులు మంచి పాత్రను పోషించారని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అక్షరాస్యులుగా చదువు నేర్చుకున్న అభ్యాసకులకు, చదువు నేర్పిన వాలంటీర్లకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమం అనంతరం మంత్రి, చేవెళ్ళ శాసన సభ్యులు, కలెక్టర్, ఇతర ఉన్నత అధికారులు కార్యక్రమంలో పాల్గొన్న బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, సెర్ప్ సీఈఓ దివ్యదేవరాజన్, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి ఓజా, జిల్లా అదనపు కలెక్టర్ కె.కిరణ్మయి,విమెన్ కమిషన్ మెంబర్ సదాలక్ష్మి, పిడి డీఆర్డీఏ శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేశ్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ,అనిత, డిపిఎంలు, ఏపీఎంలు, జిల్లా సమాఖ్య పాలకవర్గం సభ్యులు, స్నేహ సంఘం సభ్యులు, సిడిపిఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మందుల మాఫియా ఆగడాలు రోగులపై భారమా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, అనుబంధ మెడికల్ షాపుల వ్యవహారంపై రోగుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైద్యులు సూచిస్తున్న కొన్ని మందులు సాధారణ ఫార్మసీల్లో లభ్యం కాకపోవడంతో, ఆసుపత్రులకు సంబంధించిన మెడికల్ షాపుల నుంచే కొనుగోలు చేయాల్సి వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో రోగులు అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోతున్నారు. జనరిక్ మందులు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ, ఖరీదైన బ్రాండెడ్ మందులనే ఎక్కువగా సూచిస్తున్నారని చెబుతున్నారు. కొన్ని చోట్ల మందుల ధరలు మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్నాయని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. రోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని పారదర్శక వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై ఔషధ నియంత్రణ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని, అక్రమాలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

## ముఖ్యమంత్రిని దూషించినందుకు కామేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ పతే మహమ్మద్, మేకల మల్లి బాబు యాదవ్ లను వ్యక్తిగతంగా అసభ్యకరంగా దూషిస్తూ వాయిస్ మెసేజ్ వాట్సాప్ గ్రూపులలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన దేవండ్ల సీతారాములు అనే వ్యక్తి పెట్టడం వలన అతనిపై కామేపల్లి పోలీస్ స్టేషన్లో 296(బి),351,352(బి)బిఎన్ ఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదయింది. శుక్రవారం రాత్రి 10 గంటలకు రాం రెడ్డి వెంకట్ రెడ్డి సైన్యం, కామేపల్లి బీసీ వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగతంగా దూషిస్తూ మెసేజ్ పెట్టడం జరిగింది. దీనిపై ఫిర్యాదు చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ ను వివరణ అడగ్గా కావాలని కొంతమంది కాంగ్రెస్ పార్టీని పలుచన చేయాలని, ఇటీవల మండలాధ్యక్షులుగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబు సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలి రావడం జీర్ణించుకోలేక వ్యక్తిగతంగా ఎదురుగా ఉండి మాట్లాడలేని కొంతమంది ఇలా చేయడం దురదృష్టకరమని, దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం, ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం జరిగిందని తెలిపారు.

## ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు రూ.2.00కోట్ల

### గ్రంథాలయ సెస్ నిధుల విడుదలకు మున్సిపల్ కమిషనర్ హామీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వసూలు చేసిన గ్రంథాలయ సెస్ నిధులలో పెండింగ్‌లో ఉన్న మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా , కార్యదర్శి కె. కరుణ కుమారి, కార్యాలయ సిబ్బంది వి. అఖిల్, జె. భాస్కర్ రావులు ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ పరిధిలోని కేంద్ర, శాఖ గ్రామీణ గ్రంథాలయాల నిర్వహణకు గ్రంథాలయ సెస్ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నందున పెండింగ్ నిధులను విడుదల చేయడం అత్యవసరమని వివరించారు. గ్రంథాలయాల నిర్వహణ, పాఠకులకు మెరుగైన సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధుల అవసరాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.వినతిపై సానుకూలంగా స్పందించిన ఖమ్మం మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న గ్రంథాలయ సెస్ నిధులలో రూ.2.00 కోట్లను త్వరలోనే జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం ఖాతాకు బదిలీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు . మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన హామీ పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా హర్షం వ్యక్తం చేస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు

**- ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం**

**-- కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్ఫెక్షన్లు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు.వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు ఎముక పునర్నిర్మాణం చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్, సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా 13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలను కాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు.అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు.రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు. ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన శనివారం తల్లాడ మండల పరిధిలోని రామనుజవరం గ్రామ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై చోటుచేసుకుంది.స్వర్ణకంటి జస్వంత్ (అశోక్) (36) భార్య జ్యోతి, కుమార్తె మాన్య, కుమారుడు కళ్యాణ్ రామ్ తన కుటుంబంతో కారులో అన్నవరం దేవస్థానం వెళ్లారు. దర్శించుకొని తిరిగి హైదరాబాదు తిరుగు ప్రయాణంలో ఉండగా తల్లాడ మండలం రామనుజవరం గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి, రహదారి ఎడమవైపు ఉన్న బారికేడను బలంగా ఢీ కొట్టింది. దీంతో గాలిలో కారు పల్టీలు కొట్టి హైవేపై ఎగిరి పడడంతో స్వర్ణకంటి జస్వంత్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. భార్య జ్యోతి, కుమార్తె మాన్యాకు కాలు విరగడంతో గాయపడిన భార్య పిల్లలను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.మృతుడు బొల్లారం పోలీస్ స్టేషన్‌లో 2021 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కుమారుడు కళ్యాణ్ రామ్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడ్డాడు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## రేపటి నుంచి జీలుగులు, జనుము విత్తనాలు పంపిణీ నేలకొండపల్లి,



నేటి శుభోదయ ::: మండలంలోని పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు, జనుము విత్తనాలను సోమవారం నుంచి పంపిణీ చేయనున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ తెలిపారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీలలో విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. సబ్సీడీ పై అందించే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోదులబండ సొసైటీలో 49.80 క్వింటాల జీలుగులు, రామచంద్రాపురం సొసైటీ లో 49.80 క్వింటాలు, రాజేశ్వరపురం లో 199.80 క్వింటాల, చెన్నారం సొసైటీ లో 49.80 క్వింటాల మంగ్రాజుపల్లి సొసైటీ లో 60 క్వింటాలు, మోటాపురం 60 క్వింటాలు, నాచేపల్లి -సొసైటీలో 45 క్వింటాలు, నేలకొండపల్లి సొసైటీలో 99 క్వింటాలు.✓ రాజారాంపేట 60 క్వింటాలు జీలుగులు ఉన్నట్లు తెలిపారు. మంగ్రాజుపల్లి సొసైటీ లో 10 క్వింటాల జనుములు, మోటాపురం సొసైటీలో 10 క్వింటాల జనుము, రాజారాంపేట సొసైటీలో 10 క్వింటాలు, నేలకొండపల్లి సొసైటీలో 10 క్వింటాల జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జీలుగులు 30 కేజీల బస్తా, రూ.4905 ధర కు 50 శాతం సబ్సీడీ పై రూ.2453 రైతు చెల్లించాల్సి ఉందని తెలిపారు. జనుము 40 కేజీల బస్తా ధర రూ.6220 ఉండగా, 50 శాతం రాయితీ రూ.3110 రైతు చెల్లించాలని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పాస్పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకుని సొసైటీ వద్ద విత్తనాలను పొందాలని సూచించారు.

## ఖమ్మం లో టిఆర్ ఆర్ ఆర్తో ఆక్సిడెంట్ కేర్ అధినేత ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తోట లక్ష్మణ్ వైద్య ప్రపంచంలో సరికొత్త రికార్డు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం వైద్య రంగంలో ఒక మెడికల్ హబ్ గా పేరిందిన తరుణంలో ఆర్థోపెడిక్ సర్జరీ రంగంలో మరో అరుదైన రికార్డును సాధించిన ప్రముఖ వైద్య నిపుణులుడాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ అని చెప్పక తప్పదు. సొంత హాస్పిటల్ స్థాపించిన 18 నెలల వ్యవధిలోనే వందలాది క్లిష్ట సర్జరీలను సైతం జయిస్తూ రోగుల ప్రముఖుల ప్రశంసలు పొందుతున్నారు.ఆర్థోపెడిక్ సర్జరీలలో 100 శాతం సక్సెస్ రేట్ ను సాధిస్తూ ఖమ్మం నగరంలో అత్యంత నమ్మకమైన ప్రతిభావంతుడైన ఆర్థోపెడిక్ సర్జన్ గా గుర్తింపు పొందుతున్నారు. ఈ 18 నెలల విజయోత్సవం సందర్భంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి వైద్య వృత్తిలో ఆర్థోపెడిక్ సర్జన్ గా నా కెరియర్ ని ప్రారంభించి సొంత హాస్పిటల్ టిఆర్ ఆర్ ఆర్తో ఆక్సిడెంట్ కేర్ ను స్థాపించి 18 నెలలు పూర్తి చేసుకున్నామని మా ఈ ప్రయాణంలో అనేకమైన క్లిష్టమైన సర్జరీలను జయించి రోగుల ప్రాణాలను కాపాడుటంలో కృషి చేస్తున్నామని ఇది ప్రజలు పునర్జన్మగా భావించి వారు మాకిచ్చిన ఆశీర్వాదమే మా విజయానికి నాంది అని తెలిపారు. మా టి ఆర్ ఆర్ హాస్పిటల్ లో ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునికమైన వైద్య పరికరాలతో సామాన్యులకు అందుబాటులో ఉంచుతూ క్లిష్టమైన సర్జరీలను కూడా సులువుగా పూర్తి చేయగలుగుతున్నామని వివరించారు . రోగులకు వైద్య సేవలతో పాటుటేక్ కేరర్ గా ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బందిని అందుబాటులో ఉంచుతూ వారి భయాన్ని దూరం చేస్తున్నామని తెలిపారు. మా హాస్పిటల్ వైద్య సేవలకే కాకుండా ఈ వృత్తిలో అనేకమందికి ఉపాధి అవకాశాలు కలిపిస్తున్నామని తెలిపారు. నిరంతరం శ్రమించే తత్వం రోగుల పట్ల అంకిత భావమే మా విజయ రహస్యమని తెలిపారు. సాధారణ ప్రజల నుంచి ఎంతోమంది సెలబ్రిటీల వరకు మా వైద్యంపై నమ్మకం ఉంచడానికి ప్రధాన కారణం మేము సర్జరీ రంగంలో సాధించిన అద్భుతమైన సక్సెస్ రేట్ అని తెలియజేస్తూ, మా ఈ ప్రయాణంలో అహర్నిశలు మాకు సహకరించిన ఖమ్మం రాజకీయ పుర ప్రముఖులకు, అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు మా వైద్య సేవలు పొంది మా అభివృద్ధిని ఆకాంక్షించే మా సహచరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మీ ఆదర అభిమానం మాకు ఎల్లప్పుడూ తోడు ఉండాలని తెలియజేశారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# గాయపడిన మహిళా కార్మికురాలికి రూ.1.75 లక్షల నష్టపరిహారం అందజేత



కూకట్‌పల్లి, మే 30 ( నేటి శుభోదయ)కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హెచ్‌పీ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గాయత్రి ప్రైవేట్ లిమిటెడ్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా కార్మికురాలు ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన ఘటనలో ఆమెకు రూ.1.75 లక్షల నష్టపరిహారం అందజేశారు.విధి నిర్వహణలో ఉండగా జరిగిన ప్రమాదంలో మహిళా కార్మికురాలి కుడి చేతి రెండు వేళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం అనంతరం సంస్థ యాజమాన్యం వైద్య చికిత్స అందించినప్పటికీ, నష్టపరిహారం విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని కార్మికులు పేర్కొన్నారు.దీంతో తోటి కార్మికుల సూచన మేరకు బాధితురాలు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్‌ను కలిసి తన సమస్యను వివరించింది. విషయాన్ని తెలుసుకున్న రవి సింగ్ వెంటనే స్పందించి సంస్థ యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపారు. బాధిత కార్మికురాలికి న్యాయం జరిగేలా కృషి చేసి, నష్టపరిహారంగా రూ.1,75,000 అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు.ఈ సందర్భంగా రవి సింగ్ బాధిత మహిళా కార్మికురాలి కుటుంబ సభ్యులకు రూ.1.75 లక్షల విలువైన చెక్కును అందజేశారు. తమ సమస్యను పరిష్కరించి న్యాయం జరిగేలా కృషి చేసిన రవి సింగ్‌కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ద

# డిజిపిని కలిసిన శాసనసభ్యులు కూనంనేని




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కొత్తగూడెంశాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ఇతర అంశాలపై చర్చించారు. సివి ఆనంద్ పాలనలో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని కూనంనేని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డల ముఖంలో ఆనందం...

ప్రతి ఇంటా కళ్యాణ వైభోగం...

–ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

–కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 30:మంచాల మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని.ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచే గొప్ప కార్యక్రమంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అభివర్ణించారు. మంచాల మండలానికి చెందిన 53మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఇబ్రహీంపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన అందజేశారు. ఆడబిడ్డల వివాహం కష్టాలతో జరగకుండా, ఆనందోత్సాహాల నడుమ జరగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి నిధులు

సీఎస్ఆర్ నిధులను ప్రజా సంక్షేమానికి సమర్థవంతంగా వినియోగించాలి

= నిధుల కేటాయింపు పై సంగారెడ్డి జిల్లా అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి దామోదర రాజనర్సింహ




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి:కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా, పారదర్శకంగా వినియోగించి సామాజిక అభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సీఎస్ఆర్ సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాకు ఆయా పరిశ్రమల నుండి సి ఎస్ ఆర్ కింద ఎన్ని నిధులు వచ్చాయి,ఎంత ఖర్చు చేశాం, ఈ సంవత్సరం ప్రతిపాదనలు గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య సంస్థల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతతో కేటాయించాలని సూచించారు.జిల్లాలోని పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకొని ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. జిల్లాలోని ఆయా అవసరాలను గుర్తించి, కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో వాష్ రూమ్స్ , కాంపౌండ్ వాల్స్ , కిచెన్ షేడ్స్, డైనింగ్ హాల్,డార్మెంటరీ , బెడ్స్, అదనపు క్లాస్‌రూమ్‌ల నిర్మాణం, ఫర్నిచర్, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య వసతుల కల్పనకు సీఎస్ఆర్ నిధులను ప్రాధాన్యతగా వినియోగించాలని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ ప్రతిపాదనల అమలు, పురోగతిపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రతిపాదిత పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలోని పరిశ్రమలు సామాజిక అభివృద్ధిలో భాగస్వాములై ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.సీఎస్ఆర్ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై మంత్రి వారికి పలు సూచనలు చేసారు. ప్రజా ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీవోలు, సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతు గుండెల్లో తుమ్మల- మొక్కజొన్న కొనుగోళ్లతో నెరవేరిన నమ్మకం

– వి వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోలు – రెండున్నర లక్షల బస్తాలను గోదాములకు తరలించిన అధికారులు– చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలు– రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్న కొనుగోలు నగదు– తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల ప్రత్యేక కృతజ్ఞతలు– అల్లిపురంలో బాణసంచా, స్వీట్ల పంపిణీతో సంబరాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసింది. రైతులు పండించిన ధాన్యం నిల్వల్లోనే ఉండిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన హామీని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. అధికార యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తం చేస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ భరోసా కల్పించారు. దీంతో రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగింది.

## - రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

వి వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో సుమారు రెండున్నర లక్షల బస్తాల మొక్కజొన్నను కొనుగోలు చేశారు. ఈ ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు దాదాపు 300 లారీలు, ట్రాక్టర్లను వినియోగించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వేగంగా తరలింపు చేపట్టారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా చూశారు. ఈ చర్యలతో రైతుల్లో సంతృప్తి వ్యక్తమైంది. వ్యవసాయ శాఖ సమన్వయంతో కొనుగోళ్లు విజయవంతంగా పూర్తయ్యాయి.

## - ఖాతాల్లోకి నేరుగా నగదు

కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించిన చెల్లింపులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకున్నారు. పారదర్శకంగా నిధులు అందే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించనుంది. దీంతో రైతులకు ఆర్థిక భరోసా లభించనుంది. చెల్లింపుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నిర్ణయం రైతు కుటుంబాలకు ఊరటనిచ్చింది.

## - అల్లిపురంలో ఆనందోత్సవం

మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంతో అల్లిపురం గ్రామంలో రైతులు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో స్వీట్లు పంచుతూ వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

## - తుమ్మలపై రైతుల ప్రశంసల జల్లు

ఈ కార్యక్రమంలో వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు, కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు. రైతుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రావూరి నాగరాజు, గుండె ఆదినారాయణ, పులిమల్ల నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. మాదినేని సతీష్, పత్తిపాటి శ్రీను, సంక్రాంతి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దమ్మాలపాటి సైదులు, రావూరి వీరయ్య, రావూరి చిన్నరామయ్య కూడా సంబరాల్లో భాగమయ్యారు. రైతుల సంక్షేమం కోసం తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా రైతులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.



# పర్యావరణ పరిరక్షణ కు చర్యలు శూన్యమే

– అక్రమంగా మట్టి, గ్రానైట్ తరలింపు పై మైనింగ్ శాఖ మౌనమేల

ఖమ్మం, నేటి శుభోదయ : పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన ఆ మైనింగ్ శాఖ జిల్లా అధికారిగా విధుల్లో చేరిన నాటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా పరిరక్షణ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. పేరుకే నిజాయితీ ఆఫీసర్ చేసే పనులన్నీ అక్రమ పద్ధతులే అని ఆ శాఖ సిబ్బందే చర్చించుకోవడం ఇప్పుడు ఖమ్మం జిల్లాలో హాట్ టాపిక్ గా మారుతోంది. తమ కుటుంబం అంతా ఉద్యోగుల ఫ్యామిలీ అంటునే చేయాల్సిన పనుల్ని చక్కబెట్టే ప్రయత్నం చాటు మాటుగా చేయడం ఆయనకు షరా మామూలే అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఖమ్మం రూరల్, అర్బన్, వైరా, మధిర, చింతకాని, బోనకల్లు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట, కొణిజర్ల, కారేపల్లి, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మట్టి మాఫియా వ్యాపారులకు వరంగా ఆ వ్యాపారం కలిసి వస్తోంది. ఖమ్మం జిల్లాలో నిత్యం కోట్ల రూపాయల విలువైన మట్టి ని అక్రమంగా తరలిస్తున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులది. ఆయా గ్రామలలో అధికార, ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులే కూడా గట్టుకొని ఇదే తరహాలోనే కొత్తగా రూపుదిద్దుకుంటున్న మట్టి మాఫియా డాన్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువయ్యాడు అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మధిర పరిధిలో గల మడుపల్లి చెరువు నుండి రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కల్లూరు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో మట్టి మాఫీయా వ్యాపారులు రెచ్చిపోయి మట్టిని అక్రమంగా తరలిస్తున్న కనీసం దాడులు చేసిన పాపాన పోలేదు. అక్కడ కూడా మాజీ ప్రజాప్రతినిధులంతా కలిసి అధికార పార్టీ రాష్ట్ర స్థాయిలో ఉన్న నేత కన్ను సన్నలలో మట్టిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలింపు చేసి అతి తక్కువ కాలంలోనే కోట్ల రూపాయల విలువైన ఆస్తులను కూడా బెట్టుకోవడం జరిగింది. అక్కడి వ్యక్తులు లారీలు, టిప్పర్, ట్రాక్టర్ లను పదుల సంఖ్యలో కొనుగోలు చేసి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇదంతా జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని విషయం అని చెప్పక తప్పదు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని ఆంధ్ర ప్రాంతానికి తరలింపు చేస్తున్న ఏ ఒక్క రోజు కూడా వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు స్పందించక పోవడం శోచనీయం. ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు మట్టి అక్రమంగా రవాణా దారులకు, గ్రామస్తులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న వారి పట్ల స్పందించక పోవడం శోచనీయం. ఇటివల మడుపల్లి చెరువులో నుంచి ఆంధ్ర ప్రాంతానికికి అడ్డగోలుగా మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియా, గత మూడు రోజుల నుంచి గ్రామస్తులు వద్దు అని చెబుతున్నా వినకుండా మట్టిని తరలిస్తున్న ఊర్లో కొంతమంది మనుషులు ఊరిలో రోడ్లకే పర్మిషన్ ఇవ్వని అధికారులు రాత్రి వేళలో ఆంధ్ర ప్రాంతానికి మట్టిని తోలించేందుకు ఎలా పర్మిషన్ ఇచ్చారు. ట్రాక్టర్లను అడ్డుకొని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు. అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని కోరుతున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న మట్టి గ్రానైట్ అక్రమ తరలింపు పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ తరలింపు పై సంబంధించిన అధికారులను వివరణ కోరగా కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేసిన పాపాన పోలేదు. జర్నలిస్టలకే స్పందించని అధికారులు మామూలు ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అనే అనుమానం కలగమానదు. ఇలాంటి అధికారులకు మంత్రులే సమాధానం చెప్పాలి అని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలి

మరియ తల్లి స్ఫూర్తితో మరియదళం సేవలు అందించాలి

– ముగిసిన అద్భుతాల మేరీ మాత మహోత్సవాలు



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ ::: దైవమాత మరియతల్లి స్ఫూర్తితో కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలని భక్తులకు ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పిలుపునిచ్చారు. పాలేరు లో అద్భుతాల మేరీమాత పుణ్యక్షేత్రం మహోత్సవాల ముగింపు వేడుకలలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో తొలుత మరియతల్లి తేరుప్రదక్షిణ కన్నుల పండుగగా జరిగింది. కోలాట బృందం, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలతో మరియతల్లి స్వరూపంతో పాలేరులో నేత్రపర్వంగా మరియతల్లి తేరుప్రదక్షిణ జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఈ మరియతల్లి తేరుప్రదక్షిణలో పాల్గొని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మరియతల్లి అందించిన స్ఫూర్తితో భక్తులు సేవలందించాలని కోరారు. పాలేరు పుణ్యక్షేత్రం కేంద్రంగా మరియదళం ఉమ్మడి జిల్లాలో ప్రత్యేకంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఏసుప్రభు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం అని తెలియజేశారు. క్షమా, సమాధానం, పరోపకార లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. కారుణ్య హృదయంతో తోటివారిపట్ల ఆత్మీయతతో మెలగాలని కోరారు. పాలేరులో 76 అడుగుల మేరీమాత స్వరూపం ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి చెందడం, ఈ పుణ్యక్షేత్రంలో విశ్వాసులకు మరియతల్లి ఎన్నెన్నో అద్భుత క్రియలతో ఆశీర్వాదాలను అందించారని పేర్కొన్నారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు పుణ్యక్షేత్రం లో ఎన్నెన్నో అద్భుతాలు జరిగాయని ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని భక్తితో ప్రార్థనలు చేసినవారికి మరియతల్లి ఎన్నెన్నో ప్రయోజనాలను అందించారని తెలిపారు. ఇటీవల ఒక మహిళా భక్తురాలికి 21 సంవత్సరాల తర్వాత పండంటి బిడ్డను మరియతల్లి అందించడం అద్భుత ప్రక్రియ అని తెలిపారు. ఇటువంటి అద్భుతాలు ఈ పుణ్యక్షేత్రంలో ప్రతిభక్తునికి సంతృప్తినిచ్చాయని తెలియజేశారు. అనంతరం ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ నందిగామ మారియో, బ్రదర్ బాలరాజు, ఫాదర్ కొరివి థామస్ , ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు, సిస్టర్స్ , బ్రదర్స్, విశ్వాసులు పాల్గొన్నారు.



# ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో మార్పు కోసం పౌరుల మండలి డిమాండ్:సీతారాం దూలపాళ




రాజేంద్రనగర్,మే30(నేటి శుభోదయ):ప్రజాస్వామ్యం ఎన్నికలతో ముగియదు.అధికారంలో ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ పార్టీల ప్రధాన బాధ్యత ప్రజా ప్రయోజనాలను కాపాడడం మనందరిపై ఉందని మణికొండ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ హెచ్చరించారు.ప్రస్తుతం ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీల పనితీరును ఎన్నికల మధ్యకాలంలో నిరంతరం సమీక్షించే,అంచనా వేసే సమర్థమైన వ్యవస్థ లేకపోవడం ఒక ప్రధాన లోపం.నేడు దేశవ్యాప్తంగా అవినీతి,పెరుగుతున్న నిరుద్యోగం,అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన విద్య,వైద్య సేవలను అందించడంలో వైఫల్యం, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత మరియు పారదర్శక ఎన్నికల నిర్వహణలో లోపాలు,ఆర్థికంగా సాధ్యం కాని ఎన్నికల హామీల పెరుగుదల వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తున్నాయి.ఈ నేపథ్యంలో, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని పౌరుల మండలి డిమాండ్ చేస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా రాజకీయ పార్టీల పనితీరును అంచనా వేసే "రాజకీయ పార్టీల పనితీరు జవాబుదారీతన వ్యవస్థ" ను చట్టబద్ధంగా ఏర్పాటు చేయాలని కోరుతోంది.ప్రధాన డిమాండ్లు..రాజకీయ పార్టీల పనితీరుపై స్వతంత్ర వార్షిక మూల్యాంకన వ్యవస్థ.ఎన్నికల హామీల అమలుపై ప్రజా నివేదికలు.అవినీతి,నిరుద్యోగం,విద్య,వైద్యం,మౌలిక సదుపాయాలపై పనితీరు ఆధారిత అంచనా.ఉచిత హామీలు మరియు సంక్షేమ పథకాల ఆర్థిక సాధ్యతపై తప్పనిసరి ప్రజా వెల్లడి.స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత మరియు పారదర్శక ఎన్నికల వ్యవస్థ బలోపేతం.ఎన్నికైన ప్రజాప్రతినిధుల పనితీరును ప్రజలకు అందుబాటులో ఉంచడం.అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ పనితీరుపై కూడా సమాన స్థాయిలో మూల్యాంకనం.ప్రజల తీర్పు ప్రభుత్వంలో ఉన్నప్పుడు పాలనలో విఫలమైనా,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను సమర్థంగా ప్రస్తావించడంలో విఫలమైనా,అలాంటి రాజకీయ పార్టీలను ప్రజలు ఎన్నికలలో తిరస్కరించాలి.అదే విధంగా,ప్రజా సమస్యలపై స్పందించకుండా,ప్రజల తరఫున పోరాడకుండా,తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమయ్యే రాజకీయ నాయకులను కూడా ప్రజలు నిర్దాక్షిణ్యంగా తిరస్కరించాలి.ప్రజా సమస్యలపై సరైన సమయంలో స్పందించి,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయని రాజకీయ పార్టీలు,నాయకులు ప్రజల మద్దతుకు అర్హులు కారు.ఎన్నికలు కేవలం హామీలు,భావోద్వేగాలు,కులం,మతం,డబ్బు లేదా ప్రచారాల ఆధారంగా కాకుండా పనితీరు,జవాబుదారీతనం మరియు ప్రజాసేవ ఆధారంగా జరగాలి.ముగింపు రాజకీయ అధికారమే లక్ష్యంగా కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ఉండే రాజకీయ సంస్కృతి ఏర్పడాలి.ప్రజల విశ్వాసాన్ని వాగ్దానాలతో కాదు,పనితీరు,జవాబుదారీతనంతో సంపాదించే రాజకీయ వ్యవస్థను నిర్మించాల్సిన సమయం ఆసన్నమైంది.ప్రజా సమస్యలపై స్పందించని,ప్రజల కోసం పోరాడని రాజకీయ పార్టీలు మరియు నాయకులను తిరస్కరించడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం బలపడుతుంది."ప్రజల చేత,ప్రజల కొరకు,ప్రజల పాలన"అనే ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేయడానికి ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు అవసరమని పౌరుల మండలి స్పష్టం చేస్తోందన్నారు.

# భివృద్ధిపై బురదజల్లే వారిని పట్టించుకోవద్దు..!

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" రైతుల నుండి ప్రతి గింజ కొంటామని హామీ. మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై పాలకవర్గ సమీక్షా సమావేశం

రైతు సంక్షేమంపై దృష్టిని సాధించాలని సూచన



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 30:ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డుపై తప్పుడు ప్రచారం చేసే వారిని రైతు సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకునీ బురద జల్లే వారిని పట్టించుకోవాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్ నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ సెక్రటరీ, కమీషన్ ఏజెంట్లతో షాద్ నగర్ మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. మార్కెట్ యార్డులో ధాన్యం విక్రయానికి వచ్చే రైతుల వద్ద నుండి ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మార్కెట్ మద్దతు ధర కంటే ఎక్కువగా చెల్లించి కొనడం శుభసూచకమని అన్నారు. పాలకవర్గం సూచన అధికారుల కృషి కమిషన్ ఏజెంట్ల చొరవతో ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తడిసిన ప్రతి గింజను కొన్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. మార్కెట్ యార్డులో మౌలిక వసతులపై అభివృద్ధిపై చర్చిస్తూ రైతులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు అనుగుణంగా పరిస్థితులు ఉన్నప్పటికీ కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై బురదజల్లే పని పెట్టుకుంటున్నారని అలాంటి వారిని పట్టించుకోవద్దని తమ పని తాము చేసుకుంటూ వెళ్లిపోవాలని ఈ సందర్భంగా సూచించారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే విషయాలను పరిగణలోకి తీసుకొని రాజకీయంగా చేసే విమర్శలను పట్టించుకోకూడదని పాలక కమిటీకి సూచించారు. యాడుకు వచ్చే ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా అధికారులు పాలకవర్గం కమిటీ కమిషన్ ఏజెంట్లు చొరవ చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, డైరెక్టర్ కరుణాకర్ భరత్ లోహోటీ, రవి నాయక్, పి నర్సింలు, కక్కునూరు సందీప్ కుమార్, వెంకట నరసింహారెడ్డి, తాడిశెట్టినవీన్, కమిషన్ ఏజెంట్లు ప్రకాష్ గుప్తా, జగదీశ్వర్ గుప్తా , కొత్ర రాజు, సరపు మల్లేష్, సంజీవయ్య, పెంటయ్య, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గత నెల రోజులుగా 200 మంది యువతీ,యువకులకు ఉచితంగా కర్ర సాము,కత్తి సాములో ఉచిత శిక్షణ

డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్.




రాజేంద్రనగర్,మే 30(నేటి శుభోదయ):యువతలో ధైర్యం, క్రమశిక్షణ,దేశభక్తి,ఆత్మరక్షణ భావనలను పెంపొందించలనే లక్ష్యంతో కర్ర సాము శిక్షణ తరగతులను నిర్వహించినట్లు గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ చైర్మన్ డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్ వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా 200 మంది యువతీ,యువకులకు ఉచితంగా కర్ర సాము,కత్తి సాములో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు.రాజేంద్రనగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ముగింపు కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు.200 మంది యువతి యువకులు తాము శిక్షణ పొందిన కర్ర సాము,కత్తి సాము విన్యాసాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.శిక్షణలో పాల్గొన్నా వారందరికీ సర్టిఫికెట్లు,జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా విద్యార్థులతో పాటు యువతీ యువకుల కోసం ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తాము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ఈ శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు.హైకోర్టు న్యాయవాది నరేష్ రెడ్డి,చార్మినార్ బాగ్ ఆర్ఎస్ఎస్





కార్యవాహ రంగా రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయ యుద్ధ కలలు చరిత్ర ప్రస్తుత యువతకు ఎంతో అవసరం అన్నారు.సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు.గౌతమ్ ఎంటర్ప్రైజెస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి చేరిన సిద్ధాపూర్ డంప్ యార్డ్ వ్యవహారం

**సమస్య గురించి వివరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్. ఏకో టౌన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు సమస్య వివరించిన ఎమ్మెల్యే శంకర్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 30 :షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు వ్యతిరేక అంశం వ్యవహారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. అంతేకాకుండా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు సైతం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లోని సిద్ధాపూర్ ప్రాంతంలో డంప్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేక అంశం విషయంలో స్థానిక ప్రజల మనోభావాలకు విరుద్ధంగా ఇక్కడ ఏర్పాటు చేయకూడదని వెంటనే ఈ భూముల్లో గతంలో ఇండస్ట్రియల్ పార్క్ కు కేటాయించిన విధంగా కొనసాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఇక్కడ ప్రజల అభిప్రాయాలను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. తప్పకుండా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని నియోజకవర్గానికి తగు న్యాయం చేస్తారని వీర్లపల్లి శంకర్ తెలిపారు. అదేవిధంగా ఈ అంశంపై ఆదివారం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, అదేవిధంగా రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ లకు ఎమ్మెల్యే శంకర్ లిఖితపూర్వక వినతి పత్రాలను సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో దంపు యార్డ్ ఏర్పాటు చేయకూడదని వెంటనే దీనిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వ ప్రకటన జారీ కావాలని వారిని కోరినట్లు తెలిపారు. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా వెళ్లకుండా వారి అభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఉంటుందని కచ్చితంగా ఇది జరగాలని వారిపై ఒత్తిడి తెచ్చినట్టు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. దీనిపై రాష్ట్ర పార్టీ వ్యవహారాలు ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్యం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఏంశం తమ దృష్టికి కూడా వచ్చిందని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తప్పకుండా సానుకూలంగా ప్రభుత్వ స్పందిస్తుందని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఎకో టౌన్ ఏర్పాటు జరగకుండా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు..


## ఎకో టౌన్ ఏర్పాటుకు జీహెచ్ఎంసీకి భూమి కేటాయించవద్దు

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డికి వినతి. సానుకూలంగా స్పందించిన చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 30 : షాద్ నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు కోసం జీహెచ్ఎంసీకి భూమి కేటాయించవద్దని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రం అందజేశారు. శనివారం (టీజీఐఐసీ) చైర్ పర్సన్ టి.నిర్మల జగ్గారెడ్డినీ ప్రత్యేకంగా కలుసుకున్న ఎమ్మెల్యే శంకర్ సిద్ధాపూర్ డంప్ యార్డ్ ఏర్పాటు సమస్యను ఆమెకు కూలంకుశంగా వివరించారు.షాద్నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో గల సర్వే నంబర్లు 252, 278 మరియు 361 గల 330- 34 గుంటల ఎకరాల ప్రభుత్వ భూమిని, ఒక పారిశ్రామిక పార్కును స్థాపించడం కోసం టీజీఐఐసీ ఇప్పటికే సేకరించినట్లు వారి దృష్టికి ఎమ్మెల్యే తీసుకువచ్చారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 సమీక్షా సమావేశంలో, షాద్నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ఒక ఎకో టౌన్ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు ప్రకటించారనే వార్త మన నియోజకవర్గంలో ప్రచారంలో ఉందనీ ఈ ఎకో టౌన్ ఏర్పాటు కోసం సదరు భూమిని జీహెచ్ఎంసీకి కేటాయించేందుకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని కూడా తెలిసింది.పై పరిణామాల కారణంగా, వలయాకార ఆర్థిక వ్యవస్థ, రీసైక్లింగ్ మరియు విద్యుత్ ఉత్పాదన ప్రాజెక్టుల పేరిట ఈ ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ద్రవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్లు, రీసైక్లింగ్ ప్లాంట్లు మరియు ఇతర సంబంధిత సౌకర్యాలను ఏర్పాటు చేస్తారేమోనని సిద్ధాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన, భయం వ్యక్తం చేస్తున్నారనీ, ఎకో టౌన్ ప్రాజెక్టుకు బదులుగా, మొదట ప్రతిపాదించిన ఇండస్ట్రియల్ పార్క్నే ప్రభుత్వం కొనసాగించాలని సిద్ధాపూర్ మరియు సమీప గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారనీ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. పైన పేర్కొన్న ప్రజా ఆందోళనలు మరియు భావాలను దృష్టిలో ఉంచుకుని, షాద్నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం, సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ఏర్పాటు కోసం పైన పేర్కొన్న ప్రభుత్వ భూమిని జీహెచ్ఎంసీకి కేటాయించవద్దని, మరియు టీజీఐఐసీ మొదట ప్రతిపాదించిన విధంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ప్రయోజనం కోసం ఆ భూమిని కొనసాగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను అంటూ ఎమ్మెల్యే శంకర్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై చైర్ పర్సన్ కూడా సానుకూలంగా స్పందించారనీ ఎమ్మెల్యే శంకర్ వివరించారు..



K. SHANKARAIAH
Member of Legislative Assembly
Chairman-Public Undertakings Committee, T.G.
84 - Shadnagar Constituency,
Ranga Reddy District,
Telangana State.

H.No. 18-539/A/1,
G.H.R. Colony, Pargi Road,
SHADNAGAR - 509 216.
Mobile : 9848217388

Lr. No: 2665/MLA-Shadnagar/2026/TGIIC, Dated: 30.05.2026

To
Smt. T. Nirmala Jagga Reddy Garu,
Chairperson,
Telangana State Industrial Infrastructure Corporation (TGIIC).
Telangana.

Respected Madam,

Sub: Request not to allot land to GHMC for establishment of Eco Town at Siddapur Village, Kothur Mandal, Shadnagar Constituency – Reg.

&&&

I would like to bring to your kind notice that Government land bearing Sy. Nos. 252, 278 and 361 situated at Siddapur Village of Kothur Mandal in Shadnagar Constituency, admeasuring Ac.330-34 Guntas, has already been acquired for establishment of an Industrial Park by TGIIC.

Recently, news has been circulating in our constituency that during the Swachh Bharat Mission Urban 2.0 review meeting held at Delhi, it was announced that the Government is proposing to establish an Eco Town at Siddapur Village of Kothur Mandal in Shadnagar Constituency. It is also learnt that proposals are under consideration for allotment of the said land to GHMC for establishment of the Eco Town.

Due to the above developments, the people of Siddapur and surrounding villages are expressing serious concern and fear that solid waste management units, liquid waste treatment plants, recycling plants and other related facilities may be established in the area in the name of circular economy, recycling and power generation projects.

The people of Siddapur and nearby villages are strongly requesting that the Government continue with the originally proposed Industrial Park instead of the Eco Town project.

In view of the above public concerns and sentiments, I request you not to allot the above Government land to GHMC for establishment of the Eco Town at Siddapur Village, Kothur Mandal, Shadnagar Constituency and to continue the land for the purpose of establishment of the Industrial Park as originally proposed by TGIIC.

Thanking you.

Your's Faithfully
(K. Shankaraiah)
M.L.A
84- Shadnagar Constituency

## ఉద్యోగులు అంకిత భావం తో విధులు నిర్వహించినపుడే వ్యక్తులు,సంస్థ పురోగతి సాధ్యం

:జిఈసి హెచ్ విద్యాసాగర్.



రాజేంద్రనగర్,మే30(నేటి శుభోదయ):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం లో ఆఫీస్ సబ్ ఆర్డినేట్ గా పని చేస్తున్న హరి సింగ్,డ్రైవర్ గా పని చేస్తున్న ఈ.లక్ష్మీ నారాయణ లు ఈ నెల 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు.ఈ సందర్భంగా పరిపాలనా భవనం కమిటీ హాల్ లో వారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిధిగా హాజరు అయిన వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జిఈసి హెచ్ విద్యాసాగర్ వారిద్దర్నీ సన్మానించారు.సుదీర్ఘ కాలం వారిద్దరూ విశ్వవిద్యాలయానికి అందించిన సేవలని కొనియాడారు.ప్రతి ఉద్యోగి తన విధులని నీతి,నిజాయితీలతో నిర్వర్తించినపుడే వ్యక్తి గత పురోగతి, సంస్థ పురోగతి సాధ్యం అవుతుందని రిజిస్ట్రార్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది హరిసింగ్, లక్ష్మి నారాయణ లతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.వారు విశ్వ విద్యాలయానికి అందించిన సేవలని అభినందించారు.

## చేయి చేయి కలుపుదాం డంపింగ్ యార్డు కు వ్యతిరేకంగా పోరాడుదాం

**ఎస్ బి పల్లిలో చలో కలెక్టరేట్ పై సన్నాహక సమావేశం. బిఆర్ఎస్ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 30 : చేయి చేయి కలిపి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాడుదామని బిఆర్ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. జనవరి 1న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం ఎస్ బి పల్లి గ్రామంలో సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చలో కలెక్టరేట్ కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరు మీరు మీతో పాటు మరొకరిని తీసుకోని రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ శ్యామలా దేవి దంపతుల వివాహ వార్శికోత్సవ వేడుకలు..

**పాల్గొన్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దంపతులు..:**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. శేరిలింగంపల్లి ప్రజల ప్రియతమ నాయకులు,నిత్య కృషీవలుడు, పేదల పెన్నిధి, ప్రజా నాయకులు శేరిలింగంపల్లి ఎం ఎల్ ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలాదేవి దంపతుల కి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు తొలుత వారిని శాలువా లతో సత్కరించి పూల బోకెను అందించారు. వారితో పాటు భాషా , వెంకట్రావు , చక్రపాణి లు పాల్గొని పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి ఎం ఎల్ఏ, పి ఏ సి ఛైర్మెన్ అరెకపూడి గాంధీ శ్యామలాదేవి ఆదర్శ దంపతులు నిండు నూరేళ్ళు సంతోషంగా ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో, చిరునవ్వులతో సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తి గా అ దేవ దేవుడు ని కోరుకుంటున్నట్లు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు లు తెలిపారు.

## రామప్రభు ఆధ్వర్యంలో ఐదో శనివారం అన్నదానం కార్యక్రమం




మియాపూర్ నేటి శుభోదయ ..:అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ శనివారం అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు. అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 5వ శనివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన షేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రికా ప్రసాద్ చే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం అభినందనీయం అని అన్నార్తుల కి అన్నదానం మహాదానం గొప్ప సేవ అని కొనియాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం, కిరణ్, దయాకర్, తేజ, కరుణాకర్, పాండు,జి. కిరణ్, శ్రీరాములు కాలనీ సభ్యులు, ఏఆర్పీ టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు మరియు పలువురు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు కృతజ్ఞతలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నంగునూరి సత్యనారాయణ



గజ్వేల్, 30 మే 2026 : నేటి శుభోదయం: సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ఆర్యవైశ్య సీనియర్ నాయకులు, కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం అయ్యారు, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ చేతుల మీదుగా ( ఐ హెచ్ ఆర్ సి) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్నారు, ఈ సందర్భంగా కటకం శ్రీనివాస్ మాట్లాడుతూ నంగునూరు సత్యనారాయణ రాజకీయ రంగంలో రాణిస్తూ సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు, వారికి ఐ.హెచ్.ఆర్.సి.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు, అనంతరం నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ, మానవ హక్కుల కోసం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వంశీ మోహన్ యాదవ్.

**అభినందనలు తెలిపిన భేరి రామచందర్ యాదవ్ ..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..: జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్లోని బషీర్బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్, యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి, పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్, యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిజీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, మరియు బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని శెట్టి వంశీ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపినారు..

# ఓట్ల తొలగింపు తోనే బిజేపి కి విజయం

: వి హనుమంతరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్ పేరుతో అనేక రాష్ట్రాల్లో బిజెపి ఓట్లను తొలగించి ఆయా రాష్ట్రాల్లో విజయం సాధించింది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి హెచ్ హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం జన గణన లో అందరికీ అవకాశం ఇస్తామన్నారు కానీ ఆ దిశగా చర్యలు తీసుకోలేదు అని విమర్శించారు. 1930 లో కుల గణన,జన గణన జరిగింది అని తెలిపారు. మళ్ళీ ఇంతవరకు లేకపోతే మోడీ నీ మా సంఖ్య ఎంత అని అడిగాం అని చెప్పారు. సర్ అనే పథకం పెట్టారు. దాని ఉద్దేశ్యం మంచిదే కానీ,రాహుల్ గాంధీ మొదట్నుంచి దొంగ ఓట్ల ప్రమాదం ఉన్నదని అంటూనే ఉన్నారు అని గుర్తు చేశారు. మహారాష్ట్ర,హర్యాన,బెంగాల్ లో లక్షల్లో ఓట్లు దొంగిలించారు అని తెలిపారు. బీజేపీ కి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగించ బడుతున్నాయి. లంబాడీల ఓట్లు కూడా తొలగించబడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ ఓటు హక్కు సమానం అని తెలిపారు. బీజేపీ చర్యలు అంబేద్కర్ కి అవమానం చేసేలా ఉన్నాయి అని చెప్పారు. ఓట్లు తొలగించి గెలవాలనే బీజేపీ లక్ష్యం అని తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ఓటు హక్కు ప్రాధాన్యత చెప్పాడు రాహుల్ అని తెలిపారు. బీసీ లకు రాజ్యాధికారం కల్పించాలనే లక్ష్యంతో రాహుల్ ముందుకు వెళు తున్నాడు అని తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మొద్దు నిద్ర వీడడం లేదు. కులాల వారీగా జన గణన జరుగుతేనే బిసి లకు న్యాయం జరుగుతుంది అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోతుంది అని అది తీవ్రంగా నష్టం చేస్తుందని చెప్పారు. బూత్ కమిటీలకు పోయి ప్రతి ఓటు ను పరిరక్షించే ప్రయత్నం చేయాలి అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ గుప్పిట్లో ఎలక్షన్ కమిషన్,సిబిఐ,ఈడి లు పనిచేస్తున్నాయి అని తెలిపారు. ఆర్ ఎస్ ఎస్ భావాలు ఉన్నవారి ఓట్లు ఉంచి, మిగతా వారి ఓట్లు తొలగిస్తున్నారు అని హనుమంతరావు తెలిపారు. సంచార జాతుల వారి ఓట్లను కూడా కాపాడాలి. కేంద్ర హోంమంత్రి పరిధి లో ఐఏఎస్ , ఐపిఎస్ లు పనిచేస్తున్నారు అని తెలిపారు. మొన్నటి ఎన్నికల ముందు కుల గణన జరిపిన ఘనత మన సీఎం రేవంత్ రెడ్డి దే అని తెలిపారు. దానివల్ల 56 శాతం బిసి ల జనాభా ఉన్నదని తేలింది. వలసల ఆధారంగా ఓట్లు తొలగించే ప్రమాదం ఉన్నది అని తెలిపారు. గత 50 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. జన గణనలో ఇంత ఘోరమైన ప్రశ్నలు అడగలేదు అని చెప్పారు. 12 వ కాలంలో మీ ఇంట్లో మద్యం సేవించే వారు ఉన్నారా అనే ప్రశ్న నన్ను చాలా ఆశ్చర్యానికి గురి చేసింది అని చెప్పారు. ఓటర్లను మేల్కొలిపి,వారి ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి అని తెలిపారు. కోర్టుల్లోకూడా మనకు న్యాయం జరగటం లేదు అని చెప్పారు. నేను గానుగ తిప్పే బిసి నీ అంటాడు మోడీ, కానీ గానుగ తిప్పడు అని తెలిపారు. పార్లమెంట్ లో అంబేద్కర్ ను ఘోరంగా అవమానించిన చరిత్ర అమిత్ షా,మోడీ ది అని తెలిపారు. అంబేద్కర్ మా ఆరాధ్య దైవం అని తెలిపారు. ఖమ్మం జిల్లా కు చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావేద్ కి నివాళ్ళు అర్పించేందుకు వచ్చాను అని తెలిపారు. ఆయన 40 వ రోజు కు మీనాక్షి నటరాజన్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి,జిల్లా మంత్రులు,మహేష్ కుమార్,అజహరుద్దీన్,వస్తున్నారు అని తెలిపారు. జావేద్ కుటుంబానికి మనం అందరం అండగా ఉండాలి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉండి, న్యాయం చేయాలనీ ముఖ్యమంత్రిని కోరుతున్న అని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , కాంగ్రెస్ నాయకులు మతిన్ భాయ్, షేక్ అబ్దుల్ రషీద్, ఫజల్ లు పాల్గొన్నారు.

## పెన్షన్లు దరఖాస్తుల గడువు పెంచాలి

**: మాజీ జడ్ పి టి సి దొండపాటి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతువులు దరఖాస్తులు ప్రభుత్వానికి పెట్టుకునేందుకు కొద్దిరోజుల సమయం ఇవ్వాలని కొణిజర్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చాలామంది అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోలేకపోయారని ఈ విషయం ప్రభుత్వ అధికారులు తక్షణమే గుర్తించి వారందరికీ పెన్షన్లు వచ్చే విధంగా చూడాలని వారు కోరారు. మీ సేవ సర్వీసులు సక్రమంగా పనిచేయటం వల్ల దరఖాస్తులకు కావాల్సిన పేపర్స్ ను రాక చాలామంది మిగిలిపోయారని వారు తెలిపారు. ప్రభుత్వం దరఖాస్తులు సమయాన్ని కల్పించేందుకు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచకుంటే సమ్మె చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక




మల్కాజిగిరి,మే 30(నేటి శుభోదయ):తెలంగాణ మున్సిపల్ స్టాఫ్,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు కామ్రేడ్ వి హరినాథ్ రావు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసురత్నం,రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయంలో కనీస వేతనాలు 20వేల రూపాయలు అమలు చేస్తున్నామని ప్రకటించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినటువంటి కనీస వేతనాలు మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్,గ్రామ పరిధిలో ఉన్నటువంటి పరిశ్రమలలో పనిచేసేటువంటి కార్మికులకు మాత్రమే ఆయన ప్రకటించిన వేతనాలు అమలవుతాయి.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే అటువంటి కార్మికులకు పెంచకుండా పరిశ్రమలలో పనిచేసేటువంటి కార్మికులకు యజమాన్యాలు ఇచ్చే జీతాలను ప్రభుత్వం నుండి ఇస్తున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సమస్యలల్లో పనిచేసే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.పర్మినెంట్ చేసేంతవరకు కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి.రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేటువంటి కార్మికులకు కనీస వేతనం అనుస్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా కార్మికులను నాలుగు విభాగాలుగా విభజించడం జరిగింది హై స్కిల్డ్ కార్మికులకు 39వేల రూపాయలు అమలు చేయాలి.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపాలిటీలను కార్పొరేషన్ లో వీలినం చేయడం జరిగింది.కార్మికులకు జిహెచ్ఎంసి పరిధిలో పనిచేసేటువంటి కార్మికులకు ఏ వేతనాలు ఇస్తున్నారో సిఎంసి ఏర్పాటు అయినప్పటి నుండి ఏరియర్స్ తో పాటు కార్మికులకు వేతనాలు ఇవ్వాలి.మున్సిపల్ కార్మికులు 2016లో సమ్మె చేసిన సందర్భంలో అధికారులు చర్చలు జరిపి కార్మికులకు క్యాజువల్ లీవులు15,జాతీయ పండుగ సెలవులు 8 అమలు చేస్తామని సర్కులర్ ఇవ్వడం జరిగింది.ఇచ్చినటువంటి సర్కిల్ ఎవరు నేటికీ 10 సంవత్సరాలు అయినా కూడా కార్మికులకు సెలవులు అమలు చేయకపోవడం మరి దారుణం.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ సెలవులని అమలు చేయాలని మండిపడ్డారు.పెరుగుతున్నటువంటి జనాభాకు,బస్తీలకు అనుగుణంగా కార్మిక సిబ్బందిని పెంచాలని అన్నారు.కార్మికులపై పనిభారం పెరిగి అనారోగ్యాలకు గురవుతున్నారు.కార్మికులు ప్రమాదవశాస్తూ మరణిస్తే 25 లక్షల ఇవ్వాలని మరియు దాన సంస్కరణలు ఖర్చులు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.మరణించినటువంటి కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.కార్మికులకు పనిముట్లు ఇవ్వకుండా కార్మికులే డబ్బులు పెట్టుకొని చీపురు కట్టలు కొని పారిశుధ్య విధులు నిర్వహిస్తున్నారు.వెంటనే కార్మికులందరికీ పనిముట్లు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం గౌరవ అధ్యక్షులు డి రాములు,బాబు,యాదయ్య,దస్తగిరి,ప్రకాష్,కమలమ్మ,నీలమ్మ,హసీనా బేగం,పి.లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ల్యాండ్ పేరుతో మోసాలు



నేటి శుభోదయ ప్రతినిధి మే 30 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో తక్కువ ధరలకు భూములు ఇప్పిస్తామని మోసాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోనట్టు కనపడుతుంది హైదరాబాద్ లింగంపల్లి పటాన్చెరు నుండి ఒక ఉద్యోగి దంపతులకు తక్కువ ధరలకు భూములు ఇప్పిస్తామని ఒక కారులో తీసుకువచ్చి కంగిటి తడకల్ మండలాల్లో శివారులో గల ఫామ్ లాండ్ ను చూపించి హైదరాబాదు నుండి వచ్చిన వారికి నచ్చిందా ఇప్పుడే అడ్వాన్స్ కట్టాలని అడ్వాన్స్ కట్టాలని పదేపదే అనడంతో కొద్దిగా సమయం ఇవ్వండి అని వారు చెప్పడంతో ఎందుకు వచ్చారు మీరు అంటూ ఫామ్ ల్యాండ్ సమీపంలో నుండి ఆ దంపతులకు వదిలిపెట్టి అడవి ప్రాంతంలో నుంచి వెళ్లిపోయారు కార్లో తీసుకొచ్చిన వ్యక్తులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకుండా అక్కడి నుండి కారులో నుండి వెళ్లిపోయారు మీరు ఏమి చేయాలో తెలియక ఒక వాహనదారుని సహాయంతో తడకలు వెళ్లి తడకలు మీదుగా పిట్లం వెళ్లి హైదరాబాద్ ఆర్టీసీ బస్సులో ప్రయాణమైనట్టు వారు చెప్పారు ప్రజలు దారులను నమ్మి మోసపోవద్దని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా వినకుండా డబ్బులను చెల్లిస్తూ మోసపోతున్నారు కావున ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు జిల్లా అధికారులు స్పందించి నారాయణఖేడ్ నియోజకవర్గం కు చెడ్డ పేరు తేకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని తదితరులు కోరుతున్నారు

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి కొరకు వివిధ రంగాలలో శిక్షణలు పొందాలి

**:జ్ఞాన ప్రకాష్ వైస్ ఛాన్సలర్.**




రాజేంద్రనగర్,మే 30(నేటి శుభోదయ):మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి కొరకు వివిధ రంగాలలో శిక్షణలు పొందాలి పాలు పాల పదార్థాలు ఉత్పత్తులు శిక్షణ ముగింపు సందర్భంగా జ్ఞాన ప్రకాష్ వైస్ ఛాన్సలర్ పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి నాబార్డ్ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో ఎస్ అండ్ టి సిరి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో గల 30 మంది ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులకు శిక్షణ పూర్తి పూర్తిచేసుకుని పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ సందర్శకు వచ్చిన మహిళలను అభినందిస్తూ జ్ఞాన ప్రకాష్ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ..పాలు పాల పదార్థాలు ఉత్పత్తులు పాడి సంరక్షణ అంశంపై గత పది రోజులుగా శిక్షణను గురించి ఫీడ్ బ్యాక్ తెలుసుకొని వారిని ఉద్దేశించి మహిళలు గ్రూపుగా ఏర్పడి మహిళలు పాలు పాల పదార్థాలు ఉత్పత్తులను రూపొందించి బ్రాండింగ్ ప్యాకింగ్ చేసి యాదాద్రిలో గల దేవస్థానంలో దాని హైదరాబాదులో గాని ఇతర పెద్ద పెద్ద పట్టణాలలో మార్కెటింగ్ చేసుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని పాల పదార్థాలను ముఖ్యంగా పరిశుభ్రంగా ఉండే విధంగా రూపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించిన సిరి స్వచ్ఛంద సేవా సంస్థను అధ్యక్షులు ఎదునూరు శ్రీనివాసును అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్,డాక్టర్ మాధురి అసోసియేట్ డీన్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ డాక్టర్ సాహిత్య రాణి,అసోసియేట్ ప్రొఫెసర్ స్నేహ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ లో డంపింగ్ యార్డ్ రానివ్వం

**తక్షణమే ముఖ్యమంత్రి తన నిర్ణయం వెనక్కి తీసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా ధర్మసమాజ్ పార్టీ కమిటీ**



మహేశ్వరం,మే 30(నేటి శుభోదయ):ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు సిద్ధాపూర్ గ్రామ పంచాయతీలో భూములను పరిశీలించడం జరిగిందన్నారు.పరిశ్రమల పేరిట గత ప్రభుత్వం భూములు లాక్కొని ప్రస్తుత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం అనేది నిజంగా సిగ్గుచేటు.ఈ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఛైర్మన్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ భూపాధితులు జిల్లా నాయకులు రాకేష్,స్టాలిన్ రవీంద్ర మహరాజ్,నరసింహ,రాజు,చెన్నయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెరిసిన "ఆకాశంలో ఒక తార"

**– ఘనంగా హీరో కృష్ణకు స్వరార్చన**



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: సూపర్ స్టార్ కృష్ణ 83 వ జయంతిని పురస్కరించుకొని మొగిలి ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో ఆకాశంలో ఒక తార పేరిట జరిగిన స్వరార్చన ఆద్యంతం అలరించింది. శనివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నటశేఖర కృష్ణ,ప్రిన్స్ మహేష్ బాబు నటించిన చిత్రాలలోని పాటలను గీతాంజలి పేరుతో గాయనీ గాయకులు అద్భుతంగా ఆలపించి ఉర్రూతలూగించారు. తెలుగు వీర లేవరా,ఒకటై పోదామా ఊహల వాహినిలో,మావ కూతురా నీతో ఒక మాటున్నది,ఆకాశంలో ఒక తార,వహ్వా నీ యవ్వనం,ఇది కలయని నేననుకోనా,వస్తా నీ వెనుక కాదన్నా వెనుదిరగక,చూడొద్దంటున్నా చూస్తూనేవుంటా వంటి హిట్ సాంగ్స్ తో గాయకులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. గాయనీగాయకులు వంజా మాలతి,లక్ష్మీ ప్రసన్న,శ్రీదేవి,శ్రీలత ఎస్వీ రమణ,మోహన కృష్ణ,లక్ష్మీనారాయణ చార్యులు,రామారావు కావేరి,ఎస్ ప్రకాష్,స్నేహ,యం నాగభూషణం,ఎం ఇశ్రాయేలు,జుజ్జూరు,కుటుంబరావు,లక్ష్మణ్,రవీంద్రనాయక్,పావని తమ గళాలతో సంగీత ప్రియులను విశేషంగా అలరించారు.

## జూన్ 16న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

**-- బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం పిలుపు**




తిరుమలాయపాలెం మే 30 శుభోదయ:తిరుమలాయపాలెం ప్రజాసంఘాల కార్యాలయంలో ఖమ్మం రూరల్ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం సమావేశం సాదిక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి జి. నాగరాజు హాజరై మాట్లాడారు.ప్రస్తుతం పెళ్లిళ్లు, శుభకార్యాల్లో ప్యాడ్ బ్యాండ్‌కు విస్తృత ఆదరణ లభిస్తోందని, ప్రజల అభిరుచికి అనుగుణంగా బరాత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసులు ప్యాడ్ బ్యాండ్ వాహనాలను సీజ్ చేసి కళాకారుల ఉపాధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌండ్ పరిమితులు పాటిస్తున్నప్పటికీ కేసులు నమోదు చేయడం, వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలించడం వల్ల కళాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్యాడ్ బ్యాండ్‌లపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని, సౌండ్ నియంత్రణకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, కళాకారులపై వేధింపులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బ్యాండ్ కళాకారులకు సాంస్కృతిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు, 50 ఏళ్లు దాటిన వారికి




పింఛన్, ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేషియా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బ్యాండ్ వాయిద్య కళాకారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని, ప్రతి బ్యాండ్ గ్రూపుకు బ్యాంకులతో సంబంధం లేకుండా రూ.10 లక్షల రుణ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 16న హైదరాబాద్‌లోని సుందరయ్య కళానిలయంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి బ్యాండ్ మాస్టర్లు, కళాకారులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సాదిక్, జానీబాబు, ఉపేందర్, దండగల శ్రీనివాస్, శ్యామ్, సైదులు, వినోద్, ఉదయ్, ప్రణీత్, వీరబాబు, పరుశురాం, ముత్తయ్య, వెంకన్న, సందీప్, నవీన్, మను, వెంకటేశ్వర్లు, మురళి, సాలయ్య, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లేపల్లి గ్రామం నుండి ఇద్దరు అమ్మాయిలు బాసర ట్రిబుల్ ఐటీ సీటు సాధించారు

**గ్రామానికే వన్నెతెచ్చిన బాలికలను పలువురు ప్రశంసించారు**





తిరుమలాయపాలెం మే 30 శుభోదయ:ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామం నుండి ఇద్దరు అమ్మాయిలకు బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు లభించటం అభినందనీయమని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.పదవ తరగతి ఫలితాలలో జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి మేకల జ్ఞానేశ్వరి తండ్రి సైదులు 581 మార్కు సాధించి జిల్లా ప్రభుత్వ పాఠశాలలో ద్వితీయ స్థానం మండలంలో ప్రథమ స్థానం సాధించినారు. ఈమెకు ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు లభించింది. అలాగే జల్లేపల్లి గ్రామానికి చెందిన గాదరి హాసిని తండ్రి వెంకన్న హైదరాబాదులోని గురుకులంలో చదివి 581 మార్కు సాధించినది ఈమెకు కూడా ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు లభించినది. అందుకుగాను గ్రామ ప్రజలు బంధుమిత్రులు వీరికి మరియు వీరు విద్యనభ్యసించిన స్కూలు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.


## వడదెబ్బతో వ్యక్తి మృతి



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు మండలం కుయిగురు గ్రామానికి చెందిన బండి పోసి బాబు ( 39) శుక్రవారం నాడు పగలంతా ఎండలో కూలి పని చేసి గత రాత్రి వడదెబ్బకు గురై మరణించాడు.మృతుడికి భార్య బండి కుమారి, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఎండ తీవ్రతకు మృతి చెందిన బండి పోసి బాబు మరణ వార్త విన్న కుయి గురు గ్రామస్తులు శోకసంద్రంలో మునిగి పోయారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత

**డిజిపి సివి ఆనంద్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ అన్నారు.పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్ లో డీజీపీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణను ఛాలెంజ్ తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాలను వినియోగం కట్టడి చేయకుంటే యువత భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వాటి నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సాధారణ దొంగతనం కేసుల కంటే సైబర్ నేరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయని,. సమాజంలో మారుతున్న సాంకేతికతను వాడుకుంటూ సైబర్ నేరగాళ్ళు వేల కోట్లు దోచుకుంటున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రజలను చైతన్యం పరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి రహదారి భద్రతను మెరుగుపరచడానికి, వాహనాల రాకపోకలను సులభతరం చేయడానికి ట్రాఫిక్ మేనేజ్ మెంట్ ఖచ్చితమైన అమలు చేయాలన్నారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ లైంగిక వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు వంటి సమస్యలను అరికట్టడానికి షీ టీమ్స్ భరోసా కేంద్రాలు వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం పనిచేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా రాత్రి వేళల్లో గస్తీ, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, విస్తృత వాహన తనిఖీలు చేపట్టాలన్నారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థకు పారదర్శకత అనేది అత్యంత ప్రాముఖ్యమైనదని, ఇది వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు.నేర రహిత సమాజం, కఠినమైన చట్టాల అమలు కోసం పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరమని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పలు అంశాలపై వివరించారు.

## గణిత శాస్త్ర బోధకులు రామారావు మృతి

**– సంతాపం తెలిపిన గుండాల కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ :: ప్రముఖ గణిత శాస్త్ర బోధకులు,ఉత్తమ అవార్డు గ్రహీత బసవరాజు వెంకట రామారావు శనివారం మృతి చెందారు.ఎంతో మంది విద్యార్థులను ఆయన బోధన తో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేశారు.కాగా ఆయన మరణ వార్త తెలియగానే ఎస్.బి. ఐ.టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన మరణం జిల్లా విద్యా రంగానికి తీరని లోటని కొనియాడారు.

## వైరా మున్సిపల్ కమిషనర్ గా ఎం రామచంద్రరావు



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ కమిషనర్ గా ఎం రామచంద్రరావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సిడిఎంఏ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. వైరా మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసిన గురులింగం గత ఏప్రిల్ 30వ తేదీన నల్లగొండ జిల్లా చిట్యాల కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎఫ్ ఎ ఏసీ కమిషనర్ గా మధిర సంపత్ కుమార్ ను ఇంచార్జిగా నియమించారు. అయితే శనివారం రెగ్యులర్ కమిషనర్ గా రామచంద్రరావు నియమితులయ్యారు. కూసుమంచి మండలంలో ఎంపీడీవో గా పని చేసిన ఆయన కల్లూరు మున్సిపాలిటీ కమిషన్ గా బాధ్యతలు నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల వేళ సొంత జిల్లా నుంచి తిరుమలగిరి మున్సిపాలిటీ ఆయన బదిలీ అయ్యారు. అయితే ప్రస్తుతం అయిన అక్కడి నుంచి వైరా కు బదిలీపై వచ్చారు.

## భాజపా సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**బీజేపీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్..**



( నేటి శుభోదయ : 30 ) విశాఖపట్నం జిల్లా కూర్మన్నపాలెం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్ తరగతులు కూర్మన్నపాలెం లోని దామా కన్వెన్షన్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి.ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి(సంస్థాగత) శివప్రకాశ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడేళ్లకోసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం,అంత్యోదయ సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం,పార్టీ కార్యకర్తలకు బూత్ నిర్వహణ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సోషల్ మీడియా , సంస్థాగత బాధ్యతలపై శిక్షణ అందించడంతోపాటు కార్యకర్తల్లో క్రమశిక్షణ దేశభక్తి సేవా భావాన్ని పెంపొందించే దిశలో, పార్టీ విస్తరణ కోసం తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.దేశ రక్షణే మొదటి కర్తవ్యంగా భావించి ప్రధాని ఎన్నో కార్యక్రమాలు విజయ వంతం చేస్తున్నారన్నారు.భారతదేశాన్ని ప్రపంచలోనే అగ్రరాజ్యంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ఇటువంటి తరుణంలో ప్రజలంతా ఆయనకు మద్దతు తెలపాలని కోరారు.అలాగే మాజీ ప్రధాని వాజ్‌పేయి హయాంలో ప్రోక్రాన్ అణుబాంబులను తయారు చేయించి దేశాన్ని సుస్థిర స్థానంలో నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి,పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు,జిల్లా బీజేపీ అధ్యక్షుడు పరశు రామరాజు,గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,దామా సుబ్బారావు,దయాకర్ రెడ్డి,భాస్కర నాయుడు శ్రీను,విజయానందరెడ్డి ,నూకరాజుదానేష్ ,రమేష్,అశోక్,కేశవకాంత్ ,శంకరరావు,సోంబాబు,సుహాసిని,నాగేంద్ర,చక్రవర్తి,సుశాంత్ నాగేశ్వరరావు, బాటా శ్రీనివాసరావు, జగదీష్, మనోహర్, రోహిణి, అనిత వరలక్ష్మి భువనేశ్వరి వర్రి లలిత శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగు లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



మంథని, మే -30, నేటిశుభోదయ :మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఐటీ అండ్ ఇండస్ట్రియల్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన గుంజపడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సీనియర్ నాయకులు యువకులు గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెవెన సంధ్య బానేష్ , మాజీ వైస్ ఎంపీపీ ఉదర శంకర్, ఊదరి ఓదెలు, బొల్లి శంకర్, రేగల రామన్న, మీటుకు రామ్మూర్తి, భోగి మల్లేష్, ఎండి జాఫర్, సుగుణాకర్, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం



పుట్టపర్తి, :- సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పుట్టపర్తి మునిసిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ మాట్లాడుతూ 1970 మే 30న సీఐటీయూ ఆవిర్భవించిందని, అప్పటి నుంచి “ఐక్యత - పోరాటం” నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను సంఘటితం చేస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతోందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను హరిస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నాయని విమర్శించారు. వాటికి వ్యతిరేకంగా సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపట్టిందన్నారు. కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ హక్కుల పరిరక్షణ కోసం సమష్టిగా పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.మతోన్మాద విధానాలు ప్రజల మధ్య విభేదాలను పెంచుతాయని, కార్మికులు, ప్రజల ఐక్యతను బలోపేతం చేయడం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కష్టజీవుల శ్రమకు తగిన గౌరవం, విలువ లభించే సమసమాజ స్థాపన లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, రామయ్య, గణేష్, నరసింహులు, రమణతో పాటు కార్మికులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఒడిసి, : సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఒడిసి సివిల్ సప్లై గోడౌన్ వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘం చేస్తున్న పోరాటాలను వివరించారు.సీఐటీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు రమణ మాట్లాడుతూ 1970 మే 30న సీఐటీయూ స్థాపించబడిందని, ‘ఐక్యత -- పోరాటం’ నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేస్తూ ప్రభుత్వాల కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తోందన్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఉద్యమాలు చేపట్టిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఖండిస్తూ కార్మికులు, ప్రజల ఐక్యతను బలోపేతం చేసేందుకు సీఐటీయూ కృషి చేస్తోందని తెలిపారు. కష్టజీవుల శ్రమకు గౌరవం, తగిన విలువ లభించే సమసమాజ స్థాపన లక్ష్యంగా సంఘం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుళ్లాయప్ప, కిష్టప్ప, నారాయణస్వామి, నాగరాజు, రవి, నాగముని తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభలో మహిళలకు 33% రిజర్వేషన్

### మహిళలతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీ

### సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



పుట్టపర్తి :- చట్టసభలలో వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రకటించడం హర్షణీయమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి సత్యమ్మ కూడలి వరకు ఫ్లకార్డులు చేత పట్టుకొని మహిళలు థాంక్యూ సీఎం సార్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.పొదుపు సంఘాలను తీసుకొచ్చి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. స్త్రీ శక్తి పథకం ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తూ మహిళలకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. మహిళలకు చట్టసభల్లో రాణించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయానికి అనుగుణంగా మహిళలు అన్ని రంగాలలోనూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మహిళా సంఘాల నాయకులు రామసుబ్బమ్మ, పద్మావతి, తులసమ్మ, లావణ్య, సుభాషిని, మాధవి, రాధ, శ్రీదేవి, జ్ఞాన దీపిక, షమీం, రంగమ్మ, స్నేహలత, ఉమామహేశ్వరి భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువత క్రీడల వైపు అడుగులు వేయాలి..

### నేరాలకు దూరంగా ఉండాలి: ఎస్పీ సతీష్ కుమార్



కదిరి, : యువత క్రీడల వైపు మళ్లి డ్రగ్స్, నేరాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన అవసరమని, నేరాల నివారణే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. కదిరి సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ, ఎమ్మెల్యే జట్ల మధ్య జరిగిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆకట్టుకుంది. వారం రోజులుగా సాగిన టోర్నమెంట్‌లో కదిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి 16 జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేత జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి అందజేశారు.డ్రగ్స్ దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళలు, బాలల భద్రత, సోషల్ మీడియా బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలపై యువతలో అవగాహన పెంచడమే టోర్నమెంట్ ఉద్దేశమని ఎస్పీ తెలిపారు. చట్టాలపై అవగాహన లేక కొందరు యువకులు అనుకోకుండా నేరాల్లో చిక్కుకుంటున్నారని, అది భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో జీవించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివనారాయణస్వామి, సీఐలు, ఎస్సైలు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

### :-ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి :-నాలుగో తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్‌డబ్ల్యూఎస్ నాలుగో తరగతి ఉద్యోగుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి



సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఏజెన్సీల ద్వారా ఉద్యోగులకు అందుతున్న వేతనాల్లో కోతలు లేకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు .ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ అవసరమని, దీనిపై కూడా ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

### అన్న క్యాంటీన్‌లో ఆహార నాణ్యత తనిఖీ

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఐదు రూపాయలకే పేదలకు భోజనం అందించే ప్రభుత్వ కార్యక్రమం అభినందనీయమని పేర్కొంటూ, నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సాయ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కొత్తచెరువుకు చెందిన విజయభాస్కర్ చౌదరికి రూ.6 లక్షలు, ఒడిసికి చెందిన పిట్ట ప్రభాకర్ రెడ్డికి రూ.1.60 లక్షల చెక్కులు అందించారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.



## మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం సహించను

### : అధికారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరిక

### అధికారుల నిర్లక్ష్య తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



రాయదుర్గం:మంచినీరు అన్నది ప్రజల కనీస అవసరం.ఉన్న నీటిని కూడా సక్రమంగా ఇవ్వలేకపోతే..! అంతకంటే అసమర్థత ఇంకేముంటుంది.. రాయదుర్గం ప్రజలు మంచివారు కాబట్టి బతికి పోతున్నాం. లేదంటే పరిస్థితులు తీవ్రంగా ఉండేవని” మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఆయన ఇరుశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పనితీరు, సమన్వయ లోపంపై అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణ ప్రజలకు సక్రమంగా తాగునీరు అందించడంలో ఇరు శాఖల వైఫల్యాన్ని తీవ్రస్థాయిలో ఆక్షేపించారు. మున్సిపాలిటీ మరియు విద్యుత్ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు రోజుమార్చి రోజు లేదా కనీసం మూడు రోజులకు ఒకసారి తాగునీరు తప్పక ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే... ఏడు, ఎనిమిది రోజులకోసారి కూడా నీరు ఇవ్వలేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఈ విషయంపై ఇప్పటికే పలుమార్లు అధికారులను హెచ్చరించినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది ప్రజల సమస్య కాబట్టి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇదే సమస్య మీ ఇంటిదయితే..! మీ ఇంట్లో ఆడవారు తాగునీరు రావటం లేదని మిమ్మల్ని నిలదీస్తే..! ఇలాగే ఉంటారా.. అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కేవలం విధి నిర్వహణ ముగిస్తే తమ జీతం తమకు వస్తుందన్న ధోరణితో పని చేయడం సరికాదన్నారు. ప్రజల్లో తనకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి మీరంతా ఇక్కడ పని చేస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. బాధ్యతారాహిత్య ధోరణిని వెంటనే మార్చుకోవాలని, ప్రజల సమస్యను తమ సమస్యగా భావించి పనిచేయాలని, సూచించారు. ఇకపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోమవారం నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాలను స్వయంగా సందర్శిస్తానని, అక్కడ సంబంధిత అధికారులను పిలిచి ప్రజల ముందు సమస్యపై వివరణ కోరుతానని తెలిపారు. ఆ సమయంలో ప్రజలు మిమ్మల్ని ప్రశ్నించినా, నిలదీసిన వారు తీసుకునే నిర్ణయానికి మీరంతా కట్టుబడాల్సిందన్నారు. ఇదే విధంగా సమన్వయ లోపం, నిర్లక్ష్యం కొనసాగితే ప్రజల ముందు నిలబెట్టడం లేదా క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేయడం తప్ప మరో మార్గం ఉండదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

## వైయస్సార్సీపీ నాయకులపై టీడీపీ నాయకులు ధ్వజం



ధర్మవరం :వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేసి, అప్పట్లో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్లని మోసం చేసింది నిజం కాదా అని టిడిపి నాయకులు వైసీపీ నాయకుల పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేసకాల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో ఎన్నికల్లో హామీ ఇచ్చి డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. అయితే గొడ్డలి పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అవ్వక తవ్వకలు జరిగాయి అంటూ తెలపడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. గత ఏడాది 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో ఉత్తీర్ణత సాధించిన 15,949 మంది యువతకు ఉపాధ్యాయులుగా భర్తీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కూడా ఏడు పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ వైయస్సార్సిపి పార్టీ వాళ్లకు ఇష్టం లేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిబిఎన్ రామకృష్ణ, బీరే శ్రీనివాసులు, శామ్యూల్ ,ఆజాద్ పాల్గొన్నారు.

## ఎఫ్ పి షాప్ డీలర్లు

## ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పక పాటించాలి

### తాసిల్దార్ సురేష్ బాబు, సి ఎస్ డి టి రమణబాబు



ధర్మవరం :ఎఫ్ పి షాపు డీలర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి అమలు చేయాలని తాసిల్దార్ సురేష్ బాబు, సిఎస్డిటి రమణబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎఫ్ పి షాపు డీలర్లతో ఆర్డిఓ కార్యాలయ సమావేశము భవనములో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 1 మరియు 2 తేదీలలో బియ్యం పంపిణీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న అన్ని నాన్ ఈ కేవైసీ కేసులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలి అని,సరుకుల పంపిణీ సమయంలో ప్రతి లబ్ధిదారుడికి బయోమెట్రిక్ ధృవీకరణ సక్రమంగా పూర్తి చేయాలి అని,ప్రతి నెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు సరుకుల పంపిణీ తప్పనిసరిగా పూర్తి చేయాలి అని తెలిపారు. అదేవిధంగాఅంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన నిత్యావసర సరుకులను ప్రతి నెల 3వ తేదీ లోపు సరఫరా చేయాలి అని తెలిపారు. ఎఫ్ పి షాప్ స్టాక్ బోర్డును క్రమం తప్పకుండా నవీకరిస్తూ సరైన నిల్వ వివరాలను ప్రదర్శించాలి అని తెలిపారు.. లబ్ధిదారులు సరుకులు స్వీకరించిన అనంతరం క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి డీలర్లు ప్రోత్సహించాలి అని తెలిపారు. ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్ కాల్స్ గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించి, అందిన సేవల ఆధారంగా సానుకూల స్పందన ఇవ్వాలన్నారు.సకాలంలో సరుకుల పంపిణీ, మర్యాదపూర్వక ప్రవర్తన, పారదర్శకత మరియు ఫిర్యాదుల తక్షణ పరిష్కారం ద్వారా ఐ వి ఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో 100 శాతము సానుకూల అభిప్రాయం సాధించేలా కృషి చేయాలి అని,నాణ్యమైన సేవలు అందిస్తూ, లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి అని తెలిపారు. పై సూచనలను పాటించడంలో ఏవైనా ఆలస్యం, నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడితే సహించేది లేదు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.



ధర్మవరం : ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపడితే సహించేది లేదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు రాజకీయ విశ్లేషకులు అని ఆయన వాక్యాలతో ఆంధ్ర తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రా లేదా తెలంగాణ నాయకుడు మాత్రమే కాదని ఆయన దేశాన్ని కూడా నాయకుడు అని, వేలాదిమంది అభిమానులు ఉన్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మరి కొంతమంది విశ్లేషకులు వైసిపి పార్టీ కోవత్తుగా మారి అనవసర వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని తెలిపారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి ఏ ప్రాంతం అనేది లేదని ఎక్కడైనా పని చేయవచ్చునని వారు హితవు పలికారు. ఏదైనా తప్పులు చేస్తే ఆ ప్రభుత్వాలపై మాట్లాడాలని ఆ తప్పులను సరి చేసుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్రాప్ లో పడి తెలుగు రాష్ట్రాల మధ్య రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వైసిపి పార్టీ దౌర్జన్యాలను ఎండ కట్టడానికి మా అధినేతతో పాటు టిడిపి బిజెపి బిజెపి పార్టీలను కలుపుకొని వైసీపీని సాగనంపడం జరిగిందని తెలిపారు. మున్ముందు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## ప్రమాదకరంగా బి సి కాలనీ ట్రాన్స్‌ఫార్మర్

### -రక్షణ చర్యలు చేపట్టని అధికారులు-భయాందోళనలు ప్రజలు



తలకొండపల్లి నేటిశుభోదయ:: రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా , ఇళ్ల సమీపంలో, రహదారుల వెంట ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బి సి కాలనీ 1వ వార్డులో నివాసాల మధ్య ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది.పట్టించుకోవాల్సి న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ఆయా దారిలో వెళ్లే ప్రజలు, చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారు. కాలనీలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా విద్యుత లైనల విస్తర ణ కూడా జరుగుతోంది.అయితే తదనుగుణంగా విద్యుత సరఫరాలో ఎ లాంటి అవాంతరాలు తలత్తెకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇం త వరకు బాగానే ఉన్నా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసే సమయంలో తీసుకోవాల్సిన కనీస నిబంధనలను కాంట్రాక్టర్లు మరిచిపోతున్నారు.పనుల ను పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవరిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ట్రాన్స్ఫర్మర్ పై పత్రికలలో ఎన్ని కథనాలు వచ్చినా స్పందించని అధికార యంత్రాగం,రానున్నది వర్షాకాలం కాబట్టి ఇప్పటికైనా జాగ్రత్తలు తీసుకోవాలని వాసులు ఆందోళన చెందుతున్నారు.

## బదిలీ పై వెళుతున్న సిరికొండ మండలం షేక్ అర్షద్



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )సాధారణ బదిలీలలో భాగంగా నేను ఈ మండలం నుండి బదిలీ అవుతున్న సందర్భంగా, నా విధుల నిర్వహణలో నాపై విశ్వాసం ఉంచి నిరంతరం సహకరించిన గౌరవనీయ ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి మరియు మండల ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ మండలంలో పనిచేసిన కాలం నా జీవితంలో ఒక మధురమైన అనుభవంగా నిలిచిపోతుంది. మీ అందరి సహకారం, స్నేహపూర్వక ఆదరణ మరియు మార్గదర్శకత వల్లనే నా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలిగాను.ఈ ప్రాంతంతో నాకు ఏర్పడిన అనుబంధం చిరస్మరణీయమైనది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులో ఈ మండలం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మీ అందరి ప్రేమాభిమానాలకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదములు

## టిటిడి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్ట్ మంజూరు

## చేసిన చెక్కులను అందించిన ఎమ్మెల్యే ‘బత్తుల’..



నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోరుకొండ, :రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్టు పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సు మేరకు నిధులు మంజూరైయ్యాయి. ఆ చెక్కులను ఎమ్మెల్యే బలరామకృష్ణ చేతుల మీదుగా శనివారం వారి కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులుకు అందజేశారు.

వాటి వివరాలు - మధురపూడి గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ. 4,84,736 లు, పాత మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయానికి రూ.3,17,037 లు, కొత్త మునగాల గ్రామంలో నిర్మిస్తున్నటువంటి శ్రీ విగ్నేశ్వర స్వామి ఆలయానికి రూ.3,34,000 లు,ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.